# జీవిత సభ్యత్వం

## 2008 జూలై-ఆగస్టు నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | 00.08.2008 | శ్రీ రామ బాల భక్త పుస్తక భండాగారం, రాజమండ్రి | రు. 500.00 |
| 2. | 00.08.2008 | సి. శోభనా చలపతి రావు, శ్రీకాకుళం | రు. 1000.00 |
| 3. | 00.08.2008 | ఎన్.లింగం | రు. 20.00 |
| 4. | 00.08.2008 | ఎమ్. హృతిక్ చంద్ర మెహెర్ | రు. 1000.00 |
| 5. | 00.08.2008 | ఖైసా బాలాజీ సింగ్, మంచిర్యాల్ | రు. 500.00 |
| 6 | 00.08.2008 | ఎన్. సత్య ప్రకాశ్, హైదరాబాద్ | రు. 1000.00 |
| | | **మొత్తం** | **రు. 4,020.00** |

## జీవిత - వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/-
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు. మా అడ్రస్ ఎడిటర్, మెహెర్‌బాబా, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087, ఫోన్: 99595-53218.

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310 Postal Concession: R&D/
RNP/789/2006-08, Dt.25-8-2006

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్ బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :7 సంచిక: 7 హైదరాబాద్ సెప్టెంబర్ 2008 పేజీలు: 40

వార్షిక సభ్యత్వం : రూ.100/-



# మెహెరాబాద్‌లో ఆంధ్రా గెస్ట్‌హౌస్‌కు శంఖుస్థాపన

**అక్టోబరు 9, గురువారం, మధ్యాహ్నం 12 గంటలకు**

మెహెరాబాద్‌లో ఆంధ్రా గెస్ట్‌హౌస్ నిర్మాణానికి అక్టోబరు 9, గురువారం మధ్యాహ్నం 12 గంటలకు, ట్రస్టు చైర్మన్, శ్రీ భావూ కల్చూరి శంఖుస్థాపన చేయనున్నారని కార్యక్రమ నిర్వాహకులు శ్రీ వై.ఎస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబా ప్రేమికులు విశేషంగా పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. ఆంధ్రా గెస్ట్‌హౌస్ నిర్మాణానికై ఎగువ మెహెరాబాద్‌లో బాబా సమాధికి దగ్గరలో సుమారు 500 గజాల స్థలాన్ని కొనుగోలుచేసి నూతన గెస్ట్‌హౌస్ నిర్మాణం చేపట్టిన విషయం పాఠకులకు విదితమే.

**ఈ గెస్ట్‌హౌస్ నిర్మాణపు పనులు 2009 ఫిబ్రవరి 28 నాటికి పూర్తిచేసి బాబా ప్రేమికులకు అందుబాటులో ఉంచాలన్నది తమ ఆశయమని శ్రీ వై.వి. రావ్ అన్నారు.**

**ఈ బృహత్తర కార్యక్రమంలో బాబా ప్రేమికులందరూ వస్తు / నగదు రూపేణా తగిన సహకారం అందించాలని శ్రీ రావు విజ్ఞప్తి చేసారు.**

**మరిన్ని వివరాలకు: శ్రీ వై.ఎస్.రావ్, మెహెర్ ఆనంద్, మెహెరాబాద్ - 414 006, ఆరంగావ్ , అహ్మద్‌నగర్ జిల్లా, మహారాష్ట్ర ఫోన్- 09848111671, 9011751910/ 0241-251937, 08813-231867లకు సంప్రదించగలరు.**

---

# గోదావరిఖనిలో ప్రేమిక సహవాస్

గోదావరిఖనిలో ప్రేమిక సహవాస్ సెప్టెంబర్ 28 ఆదివారం ఉదయం 7 నుండి సాయంత్రం 5 వరకు స్థానిక వైశ్య భవనము, అడ్డగుంటపల్లిలో ఏర్పాటు చేసినట్లు శ్రీ బి.రామక్రిష్ణయ్య, శ్రీ కిషన్‌రావు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నట్లు శ్రీ రామ్మోహన్‌రావు (92474-01675, 9848118745) ఒక ప్రకటనలో తెలిపారు.

---

# హెల్ప్‌లైన్

మీరు ఎటువంటి ఫిర్యాదులనైనా అందించాలంటే **శ్రీ యన్. మహేశ్వర్‌రావు -040- 27964050, 9441218841, శ్రీ కె.యస్. ఓం ప్రకాశ్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు.





# మెహెర్ సందేశం

***1927 జూన్ 5న బాబా తన మండలివారితో ఔరంగాబాద్‌కు వెళ్ళారు. ఆ తర్వాత దగ్గర్లోని ఖుల్దాబాద్ వెళ్ళి ఆ గ్రామ విశేషం గురించి చెప్తూ అక్కడున్న షిర్డిసాయి గురువైన జర్జా రీజర్ బక్ష్ సమాధిని తన మండలివారికి చూపించారు. జర్జా రీజర్ బక్ష్ అంటే సంపదలకే సంపదలనిచ్చే దాత అని అర్థం. ఆ పేరుకు ఆయన సార్థక నామదేయుడన్నారు. జర్జా రీజర్ బక్ష్ వల్లనే సాయికి బ్రహ్మైక్యం సిద్ధించిందని చెప్పారు. బ్రహ్మైక్యం స్థితి నుంచి మానవ స్థితికి సాయిని అక్కలకోట మహారాజ్ తీసుకొచ్చారని బాబా అన్నారు.***

*ఈ విషయమై మరిన్ని వివరాలు ఈ సంచికలోని పేజి. **21, 22**లలో చూడండి.*

గౌరవ సంపాదకులు

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

వ్యవస్థాపకులు:

**దశిక ప్రసాదరావు**

040-65699611

040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

# లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | యం. ఆర్. ధాకే ఫాల్కర్ | 6-16 |
| 3. | లార్డ్ మెహెర్ | 17-26 |
| 4. | ప్రతిపాదిత ఆంధ్రా గెస్ట్‌హౌస్ | 27 |
| 5. | ఖైరమంగళ | 28 |
| 6. | నిజ దర్శనం | 29 |
| 7. | మెహెరుని కొనియాడవలె | 30-31 |
| 8. | ప్రేమ | 32 |
| 9. | జీవత సభ్యులు | 33 |
| 10. | బాటసారులు | 34-35 |
| 8. | మా మాటలు | 36-39 |


## మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

# ఖోజాగూడా కొండపై ప్రేమిక సహవాస్

**అక్టోబరు 19, ఉదయం 10 నుండి 12 గంటల దాకా**

1951 అక్టోబర్ 15 – 24 వరకు మెహెర్‌బాబా హైదరాబాద్‌లోని ఖోజాగూడా ప్రాంతంలోని చిన్న కొండపై మనోనాశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

అవతారుడు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 19 ఆదివారం ఉదయం 10 నుండి 12 గంటల దాకా ప్రత్యేక సహవాస్ నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు శ్రీ రాజేంద్రమెహెర్ ఒక ప్రకటనలో తెలిపారు.

బాబా ప్రేమికులు ఆసక్తిగల వారందరూ ఈ కార్యక్రమంలో విశేషంగా పాల్గొనవల్సింది. అక్టోబర్ 19 ఉదయం 8 గంటలకు కోఠి, ఈసామియా బజార్ బాబా సెంటర్ నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# జూబ్లీహిల్స్‌లో సహవాస్

**అక్టోబర్ 12 ఉదయం 9 గంటల నుండి**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ బాబా సెంటర్‌లో అక్టోబర్ 12 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల దాకా ప్రత్యేక సహవాస్, ధుని ప్రజ్వలన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు శ్రీ నోరి మెహెర్‌చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. మెహెరాబాద్ నుండి శ్రీ దారా ఇరానీ (బాబా సోదరుని కుమారుడు), ఆయన భార్య శ్రీమతి అమృత్ (శత్రుఘ్నకుమార్, డెహ్రాడూన్ వారి కుమార్తె) ప్రత్యేక అతిధులుగా విచ్చేస్తున్నారు. ఈ సహవాస్‌లో ప్రత్యేకంగా సాయంత్రం 4 గంటలనుండి సామూహిక గోష్ఠి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీ నోరి తెలిపారు. సాయంత్రం 7 గంటలకు ధుని ప్రజ్వలన జరుగుతుందన్నారు. జంటనగరాలలోని బాబా ప్రేమికులు, చుట్టు ప్రక్కల జిల్లాల వారు అధిక సంఖ్యలో ఈ అరుదైన కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు.

# మిర్యాలగూడాలో ప్రేమిక సహవాస్ **అక్టోబరు 7**

అవతార్ మెహెర్‌బాబా అక్షరం ఫలకం త్యజించిన రోజు అక్టోబరు 7వ తేది. ఈ పుణ్యదినాన్ని స్మరించుకుంటూ ఉ॥ 9 గంటల నుండి 1 గంటవరకూ నల్గొండ జిల్లా, మిర్యాలగూడాలో ప్రేమిక సహవాస్ నిర్వహిస్తున్నట్లు బాబా ప్రేమికులు శ్రీ గోపగాని నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బాబా ప్రేమికులు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.





సంపాదకీయం

# లోపం ఎక్కడుంది??

అక్టోబర్ మాసాన్ని మెహెర్ ప్రేమిక మాసంగా వర్ణించవచ్చు. నెల పొడుగూత అనేక సహవాస్‌లు- ప్రత్యేక కార్యక్రమాలు - బాబా ప్రేమికులు అనేక మంది ఎంతో ఉత్సాహంగా ఏర్పాటు చేశారు. ఎంతో చక్కని అవకాశం అవతారుడు వారందరికీ ఇచ్చాడు. అక్టోబరు 7న మిర్యాలగూడా, 12న జూబ్లి సెంటర్, హైదరాబాద్, 19న ఖోజాగూడా, హైదరాబాద్, 18-19 తేదీలలో బైరమంగళ పాదయాత్ర, మెహెరాబాద్‌లో, ఆంధ్రాగెస్ట్‌హౌస్ శంఖుస్థాపన ఇంకా ఇలా ఈ లిస్టు చాలా పెద్దదిగానే వుంది. అన్ని జిల్లాల్లో, అనేక చిన్న గావ్రూలలో అవతారుని కేంద్రాలు నిర్మించారు. మరికొన్నిచోట్ల బాబా కేంద్రాల నిర్మాణం చురుకుగా సాగుతోంది!! శ్రీకాకుళం నుండి ఆదిలాబాద్ వరకూ అన్నట్లు- గ్రామగ్రామాన బాబా సెంటర్లు విశేష కార్యక్రమాలు అనేకం నిత్యం నిర్వహిస్తున్నారు. ఇంతవరకూ భేషుగ్గానే ఉంది. కాని అయా జిల్లాల్లో వున్న మెహెర్‌బాబా సెంటర్ల అడ్రస్సులు, ఫోన్ నెంబర్లు అందజేస్తే ఒక టెలిఫోన్ డైరీ తయారు చేసి దాన్ని అందంగా ప్రచురించి అందరికీ ఉచితంగా అందజేద్దామంటే మాత్రం అయా సెంటర్ల స్థానిక అధ్యక్ష, కార్యదర్శులు మీన-మేషాలు లెక్కిస్తున్నారు.

ఈ దిశలో ఇటీవల బాబా కేంద్రం- కోఠి సెంటర్ చేపట్టిన ప్రయత్నం ఇంకా కొనసాగుతోంది. గతనెల బి.క్రిష్ణయ్య, హైదరాబాద్, ఇచ్చిన ప్రకటనకూ స్పందన అంతంత మాత్రమే ఉండొచ్చు. ఈ సంచికలో తాడేపల్లిగూడెం మాస్టారొకరు ఇదే విషయమై తన వంతు ప్రయత్నంగా ముందుకొచ్చారు. వీరందరికంటే ముందుగా, గుంటూరు జిల్లా వినుకొండ ప్రాంతీయులొకరు పలుమార్లు లేఖలు రాసినా మిన్నకున్నట్లు సమాచార భోగట్టా. ఇకపోతే, మెహెర్‌బాబా సంచిక ద్వారా కూడా ఇదే ప్రయత్నం ఐదారేళ్ళ క్రితమే పలుమార్లు ప్రకటనల ద్వారా బాబా ప్రేమికులందరికి విజ్ఞప్తి చేశాం. విజయనగరం జిల్లా నుంచి సి.వై.చింతామణి, కొల్లి రామారావు, నిజామాబాద్ జిల్లా నుంచి నారాయణరావుగారిలాంటి పెద్దలు మాత్రం వారి వారి జిల్లాల సమాచారం అప్పట్లో పంపారు. బాబా నామవ్యాప్తిని నలుదిశలా వ్యాపింప చేయాలన్నదే బాబా ప్రేమికులందరి ఆశయం- లక్ష్యమునూ. ఈ లక్ష్యంతోనే మెహెర్‌బాబా పత్రికను ప్రారంభించామన్న సంగతి పాఠకులకు తెలుసు. ప్రతి బాబా ప్రేమికుడు తమ వంతుగా కనీసం ఐదు మందిని - ఒక స్నేహితుడు, ఆలు-మగలు యిరువురి తరఫునుంచి మరో ఇద్దర్ని చొప్పన బాబా పత్రికకు సభ్యులుగా చేర్పించమన్న విజ్ఞప్తికీ స్పందన అంతంత మాత్రమే. ఏదైనా ఒక పత్రికకు కొత్తగా ఒకరిని సభ్యునిగా చేర్పించడం, పది సహవాస్ కార్యక్రమాల ఏర్పాటుతో సమానమని మా అభిప్రాయం. ఇంతకీ- పై విషయాలపై లోపం ఎక్కడుంది?? ఎవరిమటుకు వారు వ్యక్తిగతంగా ఆలోచించాలి. సెంటర్ కార్యనిర్వాహక సభ్యులు- ముఖ్యంగా- కార్యదర్శి, అధ్యక్షులు ఆలస్యం చేయక పునరాలోచన చేయాలి!! ఎంతో కాలంగా అలక్ష్యం చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమానిలకి తగిన ఊతమివ్వాలి. ప్రోత్సహించాలి!!

# యం.ఆర్. ధాకేఫాల్కర్

- మల్లాది కృష్ణానంద్

మెహెర్‌బాబాను సాక్షాత్తూ ఈ యుగావతారుడిగా, భగవంతునిగా, మనందరి మధ్యవున్న దేవ దేవునిగా ఆరాధించిన యం.ఆర్.ధాకేఫాల్కర్ గురించి బాబా ప్రేమికులందరూ తెలుసుకోవల్సిన అవసరం వుంది.

అవతారుడితో అత్యంత సన్నిహితంగా, విధేయత, వినమ్రతతో మెలిగిన ధన్యుడాయన.

మెహెర్‌బాబాతో వారి పరిచయం, వారి సహచర్యం- అనంతరం ఆయన పట్ల అంచంచల విశ్వాసం సామాన్యులను ఆశ్చర్యపరుస్తుంది.

నేడు ధాకే ఫాల్కర్ మన మధ్యన లేరు.

కానీ, ఆయన అవతారుని సాంగత్యంలో ఆయన అనుభూతులు గురించి ఇంగ్లీషులో రాసుకున్న స్వీయచరిత్ర – **IN THE COMPANY OF AVATAR MEHER BABA** గ్రంథంలో – ధాకేజీ మనోఫలకాన్ని మన ముందు ఆవిష్కరింపజేస్తుంది.

ఈ పుస్తకంలోని తొలి అధ్యాయంలోనే, తన మొదటి పరిచయంలో మెహెర్‌బాబా పట్ల ఎంత విముఖత ఆయన ప్రదర్శించాడో నిర్మొహమాటంగా వివరించారాయన.

సద్గురు హజ్రత్ బాబాజాన్ స్కూలును 1925లో మెహెర్‌బాబా ప్రారంభించారు. 1929 దాకా ఈ స్కూలును బాబా నిర్వహించారు.

ధాకేజీ ఈ స్కూల్లో టీచరుగా, అనంతరం ప్రిన్స్‌పాల్‌గా పదోన్నతిలో పనిచేశారు.

తనకు తొలిసారిగా మెహెర్‌బాబా పరిచయమయినప్పుడు- అందరిలా బాబా పాదాలకు వంగి నమస్కరించలేదు. Very glad to meet you Sir, అని మాత్రం అన్నానని ధాకే వివరిస్తూ, హజ్రత్ బాబాజాన్ స్కూలు- ఆనాటి వివరాలు ఎన్నో కళ్ళకు కట్టినట్లు వివరించారు.

1926 ప్రాంతంలో, ఒక సందర్భంలో మెహెర్‌బాబాను భగవంతునిగా అంగీకరించనని ధైర్యంగా I would not accept Baba as God అని బాబా ఎదుటనే చెప్పానని ధాకే వివరించారు.







**అవతారునితో ధాకేజీ.** File Photo: Courtesy: Ramesh Jangale, Meherabad

మరో సందర్భంలో మెహెర్‌బాబా అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా “I consider you as the great human being ever met in my life”

– మెహెర్‌బాబాను నా జీవితంలో ఎన్నడూ తారసపడని ఒక గొప్ప మహాత్మునిగా గుర్తిస్తానని నిర్భీతిగా చెప్పాడాయన.

క్రమేణా 1926 నుండి 1929 వరకూ బాబా సన్నిధిలో మెహెరాబాద్‌లో నిర్వహిస్తున్న స్కూలుల్లో టీచర్‌గా పనిచేస్తూ మెహెర్‌బాబాతో అత్యంత సన్నిహితంగా మెలుగుతూ తనకు తెలియకుండానే ఎలా ఆయన గాఢ దివ్యప్రేమ పరిష్వంగంలో ఓలలాడినాడో ధాకే సవివరంగా తన స్వీయ చరిత్ర గ్రంథంలో ఎంతో వివరంగా తెలిపారు.

అనంతరం 1929 తర్వాత ధాకేజీ షిర్డీకి వెళ్ళే దారిలో వచ్చే రాహూరీ గ్రామంలో అడ్వకేట్‌గా ప్రాక్టీస్ చేసారు.

అవతార్ మెహెర్‌బాబా మండలి వారితో ఆంధ్ర పర్యటనలో, హమీర్‌పూర్ యాత్రలలో ధాకేజీ పాల్గొన్నారు.

సాకోరీలోని ఉపాసినీ మహారాజ్ ఆశ్రమంలో గోదావరిమాయితో పాటు మరెందరో కన్యలుండేవారు. ఈ విషయమై కొందరు స్థానికులు న్యాయస్థానంలో ఉపాసినీపై కేసు వేశారు. అయితే, మెహెర్‌బాబా సూచనల మేరకు మహారాజ్ ఆశ్రమానికి వెళ్ళి, ఆయన అనుమతి తీసుకుని మహారాజుపై మోపిన అభియోగాలను కోర్టులో వాదించి, ధాకే కేసు గెలిచారు.

ఇలాంటి ఎన్నో ఆసక్తికర ఉత్కంఠభరిత విషయాలు ధాకేజీ తన స్వీయ చరిత్ర గ్రంథంలో వ్రాసారు.

మెహెర్ చైతన్య నికేతన్ ట్రస్టు, మెహెర్ మండపేట ఈ గ్రంధాన్ని 1988లో ప్రథమ ముద్రణగా, 1992లో తిరిగి రెండవ ప్రచురణ చేసినట్లు సమాచారం వుంది.

ప్రస్తుతం ఈ పుస్తక ప్రతులు అందుబాటులో లేవు. అయితే శ్రీ నోరి హనుమంత రావు, కోఠి సెంటర్ ఇటీవల ఈ పుస్తక ప్రతిని మా కందించారు. ఆ పుస్తకంలోని కొంత అమూల్య సమాచారాన్ని పాఠకులతో పాలుపంచుకునే అవకాశాన్ని శ్రీ నోరి కల్పించారు. వారికి ధన్యవాదాలు.

కాగా, రాబోయే కొన్ని మాసాలు ధాకే వారి గ్రంథంలోని కొన్ని ముఖ్యాంశాలను ఈ సంచికలో ప్రచురించాలని తలపెట్టాం.

ఈ విషయమై మీ అభిప్రాయం తెలపగలరు. **–ఎడిటర్**





### ధాకేజీ స్వీయ చరిత్ర

# మెహెర్‌బాబాతో నా మొదటి సమావేశం

ఆ రోజు ఆదివారం.

1926 ఆగస్టు 18వ తారీఖు. సమయం సాయంత్రం 5 – 6.30 ని॥లు.

ఆ రోజు నేను ఆరంగాం వెళ్ళాను. నా స్నేహితుడొకరు ఎల్.ఎల్.బి. ప్యాసయ్యాడు. వాడికి కంగ్రాట్స్ చెప్పాలని వెళ్ళాను. ఆ పని అయిపోయి నగర్‌కు తిరిగి వస్తున్నాను. ఆ రోడ్డు పై సైకిలు తొక్కడం ఎంతో హాయిగా వుంది.

జారుడు బండలాగా రోడ్డు పల్లంగా వుంది.

దాంతో జల్సాగా సైకిలు పోనిస్తున్నాను. మెహెరాబాద్‌లో రోడ్డు ప్రక్కగా కొంత మంది కూర్చుని వున్నారు. వారిలో నాకు బాగా పరిచయమున్న పండోబా దేశముఖ్ నన్ను తన దగ్గరగా రమ్మనమని పిలిచాడు. దాంతో సైకిలు దిగి వారి దగ్గరకెళ్ళాను. పెద్ద చెక్కబల్ల క్రింద, పరుపులాంటి కార్పెట్‌పై మెహెర్‌బాబా కూర్చుని వున్నారు.

తళ తళ మెరిసిపోతున్న తెల్లని సాద్రా ధరించి వున్నారు బాబా.

బాబా చాలా అందంగా కనిపించారు.

పొడవాటి జుట్టుతో బాబా వెయ్యి సూర్యుల కాంతితో దేదీప్యమానంగా చిరునవ్వులతో కనిపించారు.

పండోబా దేశ్‌ముఖ్ నన్ను బాబాకు పరిచయం చేశారు. లెఖ్ఖలు బాగా చెప్తానని, మంచి టీచర్‌నని, స్థానిక సొసైటీ స్కూలులో పనిచేస్తున్నానని పరిచయం చేశాడు.

ఈయన **'సద్గురుశ్రీ మెహెర్‌బాబా'** అని నాతో చెప్పాడు.

నేను వంగి బాబాకు నమస్కరించలేదు.

మిమ్ముల్ని కలిసినందుకు చాలా సంతోషం– అన్నట్లు Very glad to meet you Sir, అని ఇంగ్లీషులో అన్నాను.

బాబా అప్పటికే మౌనంలో వున్నారు.

1925 జూలై 10లో బాబా మౌనం ప్రారంభించారు.

బాబా చేతిలో 'పలక – బలపం' వున్నాయి.

నేను టీచరుగా పనిచేస్తున్నానని పరిచయం చేయడం వల్లనో ఏమో, 'మాకో మంచి టీచరు కావాలి' అని బాబా నాతో అన్నారు.

దాంతో- నేను టీచరును కాను.

అందునా - మంచిగా పాఠాలు చెప్పగలవాడిని అసలేకాను.

ఏదో డబ్బులు తక్కువబడి పై చదువులకు తగిన డబ్బుల్లేని పరిస్థితుల్లో తాత్కాలికంగా టీచర్‌నయ్యానని అన్నాను.

ఐనా సరే, మీరు కనుక ఇక్కడి స్కూలులో పనిచేస్తానంటే మాకెంతో సంతోషం.

మీరు అడిగే జీతం ఎంత? ఇతర షరతులు ఏమన్నా వుంటే చెప్పమని తిరిగి బాబా అన్నారు.

ఆ రోజుల్లో మెహెరాబాద్‌లో హజ్రత్ బాబాజాన్ స్కూలు మెహెర్‌బాబా నిర్వహిస్తున్నారు.

ఆ స్కూల్లో టీచరుగా పనిచేయాలని బాబా నన్ను అడిగారు.

నాకైతే మనస్సులో అక్కడ పన్జేయాలని ఏకోశానాలేదు.

ఐనా కూడా - నా మనస్సులో విషయం ఎందుకు చెప్పాలి.

ఆచరణ సాధ్యం కాని షరతులు పెడితే పోలేదా అనుకున్నాను.

ఆ మాదిరిగా మెహెర్‌బాబా ఇవ్వజూపిన టీచర్ ఉద్యోగం నుంచి తప్పించుకోవచ్చని భావించాను.

నీ షరుతులు ఏమున్నాయో వాటిని ఈ పలకపై రాయమని బాబా తన ఒడిలోని పలకను నా చేతికి అందించారు. నా షరుతులివీ అన్నట్లు పలకపై ఇలా రాశాను.

1. నెలకు రు.300/- జీతం ఇవ్వాలన్నది నా మొదటి కోరిక. అహ్మద్‌నగర్‌లో నేను పనిచేస్తున్న చోట నాకు అప్పటికి ఇస్తున్నది కేవలం రూ.60/- మాత్రమే.

   (ఐదురెట్లు జీతం అడిగాను. ఇది వారికి సుతారామం అంగీకారం కాదన్న నెపంతో)
2. కేవలం టీచరుగా మాత్రమే ఉద్యోగం కోసం ఇక్కడకు వస్తాను. నాకు ఎలాంటి ఆధ్యాత్మిక తరగతులు ఒంటపట్టవు.
3. నేను ప్రస్తుతం పనిచేస్తున్న స్కూల్లో ఎలాంటి సెలవలు నాకు ఇస్తున్నారో - అవన్నీ ఇక్కడ కూడా ఇయ్యాలి.
4. కొన్ని సార్లు మీరిక్కడ పనిచేశేవారిని తిడతారని- చేయి కూడా చేసుకుంటడారని





వినికిడి. అలాంటివి నాకు నప్పవు అని చాలా స్పష్టంగా నా నాల్గు షరతులు బాబా ముందు విజయ గర్వంతో వుంచాను. బాబా ఒక్క క్షణం నా షరతులన్నింటినీ చూసి ఓ.కె., రేపట్నుంచి ఉద్యోగానికి రమ్మనమని ఆదేశించారు.

నేను అవాక్కయ్యాను.

ఐతే, కనీసం ఒక సంవత్సరం ఇక్కడ పనిచేస్తే కొంత మేర డబ్బు వెనకేసుకోవచ్చని భావించాను. దాంతో నేననుకున్న పై చదువులు సాధ్యమవుతుందనుకున్నాను.

దాంతో నా మనస్సులోని మాట బాబా ముందు వుంచాను.

అయ్యా- మీ స్కూల్లో పనిచేయ్యాలని నేను అసలు ఊహించలేదు.

నా షరతులన్నింటికి మీరు మరో ఆలోచన లేకుండా అన్నింటినీ అంగీకరించినందుకుగాను - మీరిచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలనుకుంటున్నాను. అయితే, మరో మారు ఆలోచించుకోడానికి వీలుగా- నాకు ఓ 15 రోజులు గడువు ఇయ్యవల్సిందిగా కోరాను.

నేను ఇక్కడ స్కూల్లో చేరాలనుకుంటే మాత్రం సెప్టెంబరు ఒకటో తేదీన వచ్చి జాయినవుతానన్నాను. అలాగే కానివ్వమన్నారు.

ఆ తర్వాత మెహెరాబాద్ నుంచి నగర్‌కు బయల్దేరాను.

1926 సెప్టెంబరు ఒకటో తేదీన సరిగ్గా ఉదయం 7 గంటలకు మెహెరాబాద్‌లోని హజ్రత్ బాబాజాన్ స్కూలులో టీచర్‌గా పనిచేయాడానికై అక్కడికి చేరుకున్నాను.

హజ్రత్ బాబాజాన్ స్కూలు ఉదయం 7 గం॥ నుంచి ఒంటిగంట వరకూ పనిచేస్తుంది. నేను బాబా ఎదుట నిలుచున్నాను. ఐతే ఆ రోజు ఆదివారం.

బాబా ఏమన్నారంటే ఈ రోజు సెలవ్ కాబట్టి రేపట్నుంటి రమ్మనమని ఆదేశించారు.

సెప్టెంబరు 2న హజ్రత్ బాబాజాన్ స్కూల్లో టీచరుగా జాయినయ్యాను.

స్కూలు యజమానిగా మెహెర్‌బాబా.

అక్కడ ఉద్యోగిగా నేను, ఆ సంబంధంతో బాబా సమక్షంలో ఉద్యోగంలో పనిచేయడం ప్రారంభించాను.

**నీ ఆధ్యాత్మిక ఖాతాలో నేను ఏమైనా జమ చేస్తే నీకేమైనా అభ్యంతరమా? అని బాబా పలకపై రాసి చూపించారు.**

అలాంటిదేమీ లేదని ధన్యవాదాలు చెప్పాను.

ఇలా ప్రారంభమైంది బాబాతో నా పరిచయం

## ధాకేజీ స్వీయ చరిత్ర

# హజ్రత్ బాబాజాన్ స్కూలు గురించి

అవతారుడు నిర్వహించిన ఉచిత ఆశ్రమ పాఠశాల గురించి ధాకే రచనలో ఎన్నో క్రొత్త విషయాలు తెలుస్తాయి- పరిశీలించండి!!

ఆ రోజుల్లో (1925-26) మెహెర్‌బాబాను సద్గురు శ్రీ మెహెర్‌బాబాగా సంభోదించేవారు. మెహెర్‌బాబా 1925లో హజ్రత్ బాబాజాన్ స్కూలు ప్రారంభించారు. 1929లో పాఠశాలను శాశ్వతంగా మూసివేశారు.

మెహెర్‌బాబా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే పలు కార్యక్రమాలను అర్థాంతరంగా ముగించారు.

ఇదే అవతారుని కార్యక్రమాలలోని విశిష్టత, ప్రత్యేకతాను.

1925-29లలో మెహెర్‌బాబా నిర్వహించిన ఉచిత పాఠశాల కూడా ఆ కోవలోనిదే.

మహాత్మాగాంధీ సయితం అప్పటిదాకా ఉచిత విద్య- అస్పృశ్యతా నివారణ మన దేశంలో ఎక్కడా. మొదలెట్ట లేదు. పాఠశాలలో 50% మంది దళితులకు ఉచిత విద్యాసేవ మెహెర్‌బాబానే తొలుతగా ప్రారంభించారు. ఈ సంగతే బాబా ప్రేమికులు గమనించాలి. ఆయన మొదలు పెట్టి ముగించిన ఆనాటి కార్యక్రమం- నేడు దేశమంతటా అమలవుతోంది కదూ!!

ఇకపోతే, ఈ స్కూలులో మరాఠీ తరగతులు నాల్గవ క్లాసు వరకూ, ఏడవ తరగతి వరకూ ఇంగ్లీషు భోధించారు.

ఏడవ తరగతి విద్యార్థులు మెట్రిక్యులేషన్ పరీక్షకు అర్హులు. ఈ స్కూలు ముంబాయి విశ్వవిద్యాలయంకు అనుబంధ సంస్థగా గుర్తింపు పొందింది. స్కూలు ఉదయం 7 గంటల నుండి ఒంటి గంటవరకూ నిర్వహించేవారు.

ఇదొక మహత్తరమైన ఆదర్శ ఆశ్రమ విద్యా సంస్థ అని నా అభిప్రాయం. ఇక్కడ పాఠశాల టీచర్లు 24 గంటలు విద్యార్థుల బాగోగులు గమనిస్తూ వున్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎంపిక కూడా 50% దళితులు, మిగిలిన వారంతా హిందూ, ముస్లిం, క్రైస్తవులూను. ఉదయాన్నే వేడినీళ్ళు, దంతాలు - నోరు శుభ్ర పరుచుకోవడానికై టూత్ పౌడర్ ఇచ్చేవారు. దంతాలు చాలా శుభ్రంగా వుండాలి. ఇదొక గొప్ప నియమం. అడపాదడపా అవతారుడు విద్యార్థుల నోరు తెరవమని చెప్పి వాళ్ళ పళ్ళు ఎలా వున్నాయో - పరిశీలించేవారు. ఏమైనా లోటుపాట్లు వుంటే బాబా శిష్యుల భరతం





పట్టేవారు. పిల్లలందరికీ ఖాకీ నిక్కరు, తెల్ల చొక్కా, స్కూలు యానిఫారంగా ఇచ్చారు. అలాగే చొక్కాపై కోటు - పాదాలకు జోళ్ళు ఇచ్చేవారు. పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఉచితంగా అందజేశారు.

ఆరోగ్యవంతమైన వంటకాలు నిత్యం వండి- వడ్డించేవారు. వంటకాలు తయ్యారీలో కూడా మెహెర్‌బాబా స్వయంగా తనిఖీ తరచు చేసేవారు. అంతేకాదు, విద్యార్థుల కోసం ఎంతో పరిశుభ్రంగా గల పాయిఖానాల ఏర్పాట్లు చేశారు. బాబానే స్వయంగా ఈ పాయిఖానాల శుభ్రంలో పాల్గొనేవారు. ఒక వారంలో కొంత మంది చొప్పున స్వచ్ఛందంగా పాయిఖానాల శుభ్రత కోసం కొందమంది టీచర్లు కూడా పాల్గొనేవారు. ఆ తర్వాత పాయిఖానాల శుభ్రత కోసం ఒకరిని నియమించారు. ఆ వ్యక్తి తన పనంతా అయినాక శుభ్రమైన దుస్తులు ధరించి మాతో వచ్చి కూర్చునేవాడు. మెహెర్‌బాబా స్వయంగా ఆశ్రమ విద్యార్థులందరికీ వేడినీళ్ళు, సబ్బుతో స్నానం చేయించేవారు. వాళ్ళ నోళ్ళు, నాసికా రంధ్రాలు శుభ్రం చేశేవారు. టర్కీ టవల్‌తో ఒంటినంతా శుభ్రంగా తుడిచి పేద పిల్లల్ని అక్కున తీసుకునేవారు. బాబాతో పాటు, మా టీచింగ్ సిబ్బంది కూడా పిల్లలకు స్నానాలు చేయించడంలో సహాయం చేసేవాళ్ళం.

ప్రతి పిల్లవానికి బాబా స్వయంగా అన్నం వడ్డించేవారు. ఆశ్రమ విద్యార్థులు ప్లేటు తీసుకుని లైన్లో బాబా ఎదుటకు రాగానే అన్నం పప్పు, చపాతీ, సబ్జీ వడ్డించేవారు.

ఇదిలా జరుగుతుండగా విద్యార్థులు **"హరి, పరమాత్మ, అల్లా, అహుర్మజ్దా, గాడ్, యజదాన్ హూ"** అని కోరస్‌లో గీతం ఆలాపించేవారు. మొదటి వరుసలో పిల్లలందరూ ఈ నామం చేయడం పూర్తికాగానే, రెండవ వరుసలోని వారు తిరిగి ఈ నామాన్ని ముక్తకంఠంతో ఆలాపించేవారు.

భోజనం అందరికీ వారి వారి ప్లేట్లలో అందగానే, **'సద్గురు శ్రీ మెహెర్‌బాబాకీజై'** అని జయజయ ద్వానాలు చేసి భోజనం తినడం ప్రారంభించేవాళ్ళు.

వారానికి ఓ రోజున వైద్య పరీక్షలు నిర్వహించేవారు. మలేరియా సోకకుండా క్వినైన్ మాత్రలు ఇచ్చేవారు.

ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సక్రమంగా అందేలా టీచర్లు పర్యవేక్షించేవారు. రాత్రిళ్ళు విద్యార్థులు నిద్రపోతుంటే, బాబావారి ఇద్దరు శిష్యులు రాత్రి కాపలాదారులుగా వుండేవారు.

ఇదొక ఆదర్శ విద్యాశ్రమం. మహాత్ముడు ప్రారంభించక మునుపే అవతారుడు ఆరంభించిన మహోన్నత విద్యా ఆశ్రమం హజ్రత్ బాబాజాన్ ఆశ్రమ పాఠశాల.

ఇలాంటి పాఠశాల ఆనాడు మన దేశంలో ఎక్కడ ఉండి ఉండలేదు.

## ధాకేజీ స్వీయ చరిత్ర

# పాఠశాల అనుభవాలు

మెహెర్‌బాబా సమయపాలనకు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారు. తన శిష్యులు అలాగే వుండాలని భావించేవారు.

నేను అహ్మద్‌నగర్‌లో వుండేవాడిని. మెహెరాబాద్ నుండి 6 మైళ్ళ దూరంలో మా ఇల్లు ఉంది. నేను ఠంచన్‌గా ఉదయం 7 గంటలకు స్కూలుకు వచ్చేవాడిని. ఐతే, ఒకరోజున ఏమయ్యిందంటే- నగర్ నుంచి మెహెరాబాద్‌కు వస్తుంటే నా సైకిలు రిపేరీ వచ్చింది. సైకిలు చైన్ లూజయి తెగిపోయింది. స్కూలు మరో మైలు దూరంలో వుంది. ఏడు గంటలు కొట్టడానికి కేవలం మరో పది నిముషాలు మిగిలింది. దాంతో నా సైకిలును దగ్గర్లోవున్న చెట్టు దగ్గర వుంచి- పరిగెత్తుకుంటూ- మెహెరాబాద్‌కు చేరాను. నేను అక్కడికి చేరగానే బాబా మరో ఇద్దరు శిష్యులతో నవ్వుతూ, కనిపించారు. నన్ను చూసిన బాబా శిష్యుల్లో ఒకరిని ఉద్దేశించి టైం ఎంత అయ్యిందని ప్రశ్నించారు. 7 గంటలకు మరో మూడు నిముషాలు వుందని వారు చెప్పారు. అప్పుడు బాబా తనదగ్గరున్న పలకపై You are in time (నీవు సరైన సమాయానికి వచ్చావ్) అని నాతో అన్నారు. ఆలస్యమయి వుంటే, ఇంటికి వెళ్ళమని చెప్పివుండునని తిరిగి బాబా పలకపై రాశారు.

నేను కూడా నవ్వుతూ నాకు ఆ సంగతి తెలుసు. నేనే కనుక రావడం ఆలస్యమయితే, స్కూలు దాకా రాకుండా మీ అనుమతి లేకుండానే ఇంటికి వెళ్ళిపోయి వుందునని- బాబాతో అన్నాను.

అప్పట్లో బాబాపట్ల నాకు ఆయనొక యజమానిగానే గౌరవం వుండేది కదా!!

బాబా చిరువ్వులతో నీ సైకిలు ఎక్కడ? అని తిరిగి నన్ను ప్రశ్నించారు.

సైకిలు దార్లో ఒక చెట్టు నీడన వుంచానని- జరిగినదంతా బాబాతో చెప్పాను.

బాబా ఏమన్నారో తెలుసాండి!!

తన దగ్గరున్న శిష్యుల్లో ఒకరిని పిలిచి, ఆ సైకిలు తీసుకుని రిపేరు చేయించి, మధ్యాహ్నాం ఒంటిగంటకల్లా సిద్దంగా వుంచమని పురమాయించారు.

అంతేకాదు- నాకు మంచి వేడి వేడి టీ ఇప్పించారు. మొదటి పీరియడ్ అయ్యేదాకా విశ్రాంతి తీసుకోమన్నారు. రెండో పీరియడ్ నుంచి క్లాసుకు వెళ్ళమన్నారు.

అలా బాబా నా పట్ల ఎంతో ప్రేమతో, దయతో వున్నారు.





## ధాకేజీ స్వీయ చరిత్ర

# మెహెరుని పట్ల నా విధేయత

నేనయితే రోజూ నగర్‌లోని ఇంటి నుంచి స్కూలుకు వస్తూ మధ్యాహ్న భోజనంగా టిఫిన్ బాక్సు తెచ్చుకునే వాడిని. లంచ్ టైంలో నా బాక్సు తీసుకుని, మెహెరాబాద్‌లో రైలు పట్టాలు దాటి ఎగువ నున్న కొండపైకి వెళ్ళే దారిలో చెట్ల నీడన, ప్రశాంత చల్లని వాతవరణంలో చిన్న రాతి బల్లపై కూర్చుని నింపాదిగా భోజనం చేసుకుని తిరిగి స్కూలు టైంకి తిరిగి వచ్చేవాణ్ని. ఇలా కొన్ని రోజులు బాగానే గడిచింది. ఇంతలో ఒకరోజున అప్పట్లో బాబా దగ్గర మేనేజర్‌గా వున్న బువా సాహెబ్ లంచ్‌టైంలో నాదగ్గరగా వచ్చి- నేను ఈ కొండ ప్రాంతంలో భోజనం చేయడం బాబా ఆజ్ఞలని ఉల్లంఘించడమేనని, ఇకపై ఇక్కడ భోజనం చేయొద్దని నిషేదాజ్ఞలు జారీ చేశాడు.

నేను లంచ్ తీసుకునే ప్రదేశం చాలా బాగుంది - భోజనం చేయడానికి వీలుగా- ప్రశాంతంగా వుంది- ఇందులో బాబా ఆదేశాలు ఉల్లంఘన ఏముందని ఎదురు ప్రశ్న వేశాను. దాంతో బువాసాహెబ్ నాపై బాబాకు ఫిర్యాదు చేశాడు. ఆ దరిమలా బాబా నన్ను పిలిపించారు. బాబా నన్ను ఎందుకు పిలిచారో నాకప్పుడే అర్ధమయిపోయింది. బాబా నన్ను ప్రశ్నించేలోగానే జరిగిందంతా పూసగుచ్చినట్లు బాబాకు నేనే చెప్పేశాను.

దాంతో బాబా ఏమన్నారంటే, “ఇక్కడ తన శిష్యుల సౌకర్యం కోసం కొన్ని నియమాలు విధించడమైంది. నా స్త్రీ మండలి సభ్యులు ఇక్కడకు దగ్గర్లోని కొండపై ఉంటున్నారు. కాబట్టి, స్త్రీ మండలికి తగిన రక్షణ కల్పించే నిమిత్తం నా శిష్యులందరికీ ఈ దరిదాపుల్లోకి ఎవ్వరినీ అనుమతించవద్దని నా ఆదేశాలున్నాయి. ఐతే, ఈ ఆదేశాలు నీకు వర్తించవులే అని బాబా నాతో ఇలా అన్నారు.

నేను చెప్పేదాంట్లో నీవు ఒకటి మాత్రం తప్పక పాటించగలవా అని బాబా నన్నడిగారు. ప్రయత్నిస్తాన్నాను. అదేదో శెలవియ్యండన్నాను. ఒకే ఒక నియమం నీవు పాటించాలని నేను హెచ్చరిస్తున్నాను. అదేమంటే, ఈ ప్రాంతంలో తిరుగాడే స్త్రీలను ఎవరినీ కామవాంఛతో కానీ మరి ఇతర విధంగాగానీ నీవు తాకరాదని బాబా ఆదేశించారు. బాబా ఇచ్చిన ఈ ఆదేశాన్ని చాలా సంతోషంగా అమలుచేయగలనని అన్నాను. ఏ స్త్రీని తాకే అవకాశం నాకు లేదని స్పష్టం చేశాను. దాంతో బాబా నవ్వుతూ ఈ ఒక్క ఆజ్ఞ మినహా మరే ఇతర ఆదేశాలు నాకు వర్తించవని బువాసాహెబ్‌తో చెప్పారు.

ఐతే, ఆ తర్వాత లంచ్ టైంలో కొండపైకి వెళ్ళడమే మానుకున్నాను. బాబా ఆజ్ఞని ఆ విధంగా తొలిసారిగా విధేయతతో పాటించాను. ఆ తర్వాతర్వాత నాకు తెలియకుండానే అవతారుని ఆజ్ఞల్ని ఎన్నింటినో తు.చ. తప్పక విధేయతతో పాటించడం అలవాటయిపోయింది.

## థాకేజీ స్వీయ చరిత్ర

# మాట నిలబెట్టుకున్న మా యజమాని

ఆ రోజుల్లో నేను మెహెర్‌బాబాను నా యజమానిగానూ, నేను ఆయన దగ్గర పనిచేసే ఉద్యోగిగా భావించేవాడినని ముందుగానే చెప్పాను కదా!! సరే ఇక చదవండి!!

బాబా ప్రతిరోజూ హజ్రత్ బాబాజాన్ స్కూలు తనిఖీకై వచ్చేవారు. ఒక రోజున ఎగువ మెహెరాబాద్‌కేసి వెళ్తూ, హజ్రత్ బాబాజాన్ స్కూలు దగ్గర క్షణకాలం ఆగారు.

స్కూలు బయటనే స్కూలు పిల్లలు త్రాగడానికి వీలుగా మంచినీటితో నింపిన మట్టికుండలుండేవి. ప్రతి మట్టికుండపైన గట్టి మూత వుంచేవారు. అయితే, ఆ రోజున బాబా కంటికి ఒక మంచినీటి కుండపై మూతలేకుండా కనపడింది.

దీంతో బాబాకు చాలా కోపం వచ్చింది. స్కూల్లో పనిచేసే ప్రతి ఒక్కరినీ పిలిపించి లైన్లో నిల్చోమన్నారు. ఇక్కడ చదువుకుంటున్న పిల్లలు రోగాలబారిన పడితే ఎవరు బాధ్యత వహించాలని స్కూలు సిబ్బందినందరినీ బాబా నిలదీశారు.

మీరెవరూ నా ఆదేశాలు అమలు చేయడం లేదు. విధేయతతో మసులుకోవడం లేదన్నారు. ఇందుకు శిక్షగానంటూ కేన్ బెత్తం తీసుకుని లైనుగా నిల్చున్న ప్రతి ఒక్కరికీ రెండేసి చొప్పున గట్టిగానే వడ్డించడం ప్రారంభించారు.

నా వంతు కూడా వచ్చింది. నాకేసి క్రీ గంట చూసి, చిరునవ్వులతో "మన ఇద్దరి మధ్య ఒక ఎగ్రిమెంటు వుందికదా- నిన్ను కొట్టరాదన్న నియమం వుంది కదా- అన్నట్లు నాకేసి చూసి, నా ప్రక్కవాళ్ళవైపుకి బాబా ముందుకు సాగారు.

నేనయితే మదిలో బ్రతుకుజీవుడా!! అనుకున్నాను.

లేదంటే ఆరోజే ఆ టీచర్ నౌకరీ వదిలేసి వుండేవాడిని.

మెహెర్‌బాబా ఆగ్రహంతో వున్నారు. అంత కోపంలో కూడా తానిచ్చిన వాగ్దానాన్ని మరిచిపోలేదు. ఆ తర్వాత నా కన్పించింది బాబాకు కోపం కానీ ఏమీలేదు. ఆ మాదిరిగా తన వారికి విధేయత, వినమ్రత నేర్పడానికన్నట్లు అలా వున్నారేమోననిపించింది.





# అవతార్ మెహెర్‌బాబా జీవిత చరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ,
లార్డ్ మెహెర్
వాల్యూం-3 (1925-29)
**మెహెర్‌ప్రభు - వాల్యూం-3**
***- తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ***

బాబా వారికి విశ్రాంతి తీసుకోవాలనిపించింది. ఆ మాటే మండలివారితో అన్నారు.

బాబా వారికి విశ్రాంతి ఏమిటని కదా? మీ ధర్మ సందేహం.

ఏమి, అవతారునికి కూడా విశ్రాంతి, విరామం అవసరముండవా?

ఇంతకూ బాబా భాషలో విశ్రాంతి అనే మాటకు అర్థం తెలుసా మీకు?

తమ ఆధ్యాత్మిక విశ్వ కార్యక్రమాలను కాసేపు మానేయడమేనని చెప్పారు.

బాబానే స్వయంగా చెప్పారీ మాటని.

పరాత్పరుడు విశ్రాంతి తీసుకోవాలనుకుంటే ప్రకృతి కూడా సహకరించాలట. అది ఎలాగంటే ఎండ కాయాలి. వర్షం పడకూడదు. కాని గమ్మత్తుగా ఆ వేళ సూర్యుడు కనిపించ లేదు సరికదా, ఆకాశము మబ్బులతో నిండివుంది. అప్పటికి నాలుగు ఐదు రోజుల నుంచి ఇదే పరిస్థితి. అందుకనే బాబా అన్నారు కదా... తన ఇచ్ఛకు ప్రకృతి అనుకూలించడం లేదన్నారు.

చాలా రోజులుగా విశ్రాంతి తీసుకుందామనుకుంటున్నాను. కానీ ఏమి చేయను. ఈ వేళ కూడా వీలుకాలేదు అన్నారు.

విశ్రాంతి తీసుకోవాలన్న ఆలోచన ఈవాల్టిది కాదన్నారు. చాలా సంవత్సరాలుగా అనుకుంటున్నానని అంటూ బాబా మరికొన్ని కొత్తసంగతులు చెప్పారు. అవతారునిగా తానేమి చేయరో స్పష్టం చేశారు. ఎందుకు చేయరో కూడా వివరించారు. ప్రకృతి తనకు ఎట్టిపరిస్థితుల్లో అడ్డంకిగా మారుతుందో కూడా బాబా తెలిపారు.

ఈ ఎండలు, ఈ వానలు నా సృష్టియే. ఐనా ఇవి నన్ను రెస్టు తీసుకోనీకుండా అడ్డుతగులుతున్నాయి. ఎందుకని?

ఎండా, వాన అంతా మిధ్య.

మరి ఆ మిధ్యకు నా దారికి అడ్డం వచ్చేటంత శక్తి ఉందా అని మీరు ఆశ్చర్యపడొచ్చు.

నేను నా ఆధ్యాత్మిక కార్యక్రమంలో వున్నప్పుడు ఏమవుతుందో తెలుసు కదా.

నా మనస్సు సర్వే సర్వత్రా వుంటుంది.

అంటే స్థూల, సూక్ష్మ, మానసిక భూమికలలోనూ, పరాత్పర పరబ్రహ్మ స్థితిలోనూ నా విశ్వాత్మ వుంటుంది. మరి నేను నా విశ్వ కార్యక్రమాన్ని కాస్సేపు ఆపేశాననుకోండి.

అప్పుడు ఏమవుతుంది అంటే నా విశ్వాత్మ పరాత్పర పరబ్రహ్మ స్థితికి వెళ్ళిపోతుంది. దానికి మాయా జగత్తుతో సంబంధం వుండదు. స్థూల, సూక్ష్మ, మానసిక భూమికలు మాయ లోనివి కాబట్టి నా విశ్వాత్మకు వాటితో సంబంధం తెగుతుంది. ఈ మాయా ప్రపంచపు అడ్డంకిని తొలిగించుకొని విశ్రాంతి తీసుకోవాలనుకొంటే నేను ఏమి చేయాలి? ఏదో వొక పని కల్పించుకుని బిజీగా వుండాలి. కొండలు ఎక్కాలి. పరుగెత్తాలి. ఏదైనా ఆట ఆడాలి. కనీసం ఎండపొడని ఆనందంగా కూర్చోవాలి.

మరి ఇప్పుడు అలా వీలు కావటము లేదు కాబట్టి నేను రెస్టు తీసుకోవాలనుకుంటే నాకు రెండే రెండు మార్గాలున్నాయి.

అవి వొకటి రెస్టు సంగతిని మర్చిపోవడము. రెండు ప్రకృతి నియమాలను తుంగలోకి తొక్కడం.

నేను వూ అంటే సూర్యుడు ఐదు సెకండ్లలో మబ్బుల చాటునుంచి బయటపడతాడు. తన ప్రతాపం చూపిస్తాడు. కానీ, అలా జరిగితే నేను సృష్టి నియమాలను ఉల్లంఘించినట్లే కదా ?

ఈ పరిస్థితికి కారకులు ఎవరు అని అంటే ఎవరిని తప్పుపట్టలేము, సరికదా, ఎవరూ ఏమి చేయలేని స్థితి ఇది.

మీకు తెలుసా ?

రుషులు, సద్గురువులు కూడా ఈ పరిస్థితిని మార్చలేరు. ప్రకృతిని వారు శాసించవచ్చు. చనిపోయిన వారికి ప్రాణము పోసి బ్రతికించగల శక్తి వారి సొంతము కావచ్చు. కాని సూర్యుడి విషయానికి వస్తే వాళ్ళ మాట చెల్లదు. ఎండ రావాలని ఆదేశిస్తే ఎండరాదు.

ఎందుకో తెలుసా ? సూర్యభ్రమణం నా అదుపు ఆజ్ఞలలో జరుగుతోంది. నేను ఎవరు ? నేను అవతారుడిని. సద్గురువులు ఏ పనినయినా చేయగలరుగానీ నా





శాసనాన్ని ఉల్లంఘించరు. శాసనకర్తలు వారు. శాసనము గీసిన గీత వారు దాటగలరా ?

మరో మాట.

ఈ భూమి మీద ఎప్పుడూ 56 మంది సత్పురుషులు ఉంటారు. వారు భగవసాక్షాత్కారం పొందిన మహాత్ములు.

వీరిలో ఐదుగురు సద్గురువులు. అలానే సర్వోత్తముడు. ఒకే ఒక్కడు. ఆ ఒక్కరే అవతారుడు.

ఈ యుగములో ఆ అవతారుడిని నేనే.

ఏడు వందల నుంచి పద్నాలుగు వందల ఏళ్ళకోసారి వస్తూవుంటాను. ప్రపంచం అల్లకల్లోలమైనప్పుడు, కష్టాలకడలిలో మునిగినప్పుడు, బాధలతో మెలితిరిగిపోతున్నప్పుడు, నా అవతార వ్యక్తీకరణ జరుగుతుంది. అవతార పురుషుడిని తాకి తరించాలని సద్గురువులు పరితపిస్తుంటారు. అదొక అనిర్వచనీయమైన వరం. అంతటి మహాద్భాగ్యం మీకు (మండలి వారికి) దక్కింది.

నన్ను ప్రేమించే మహదవకాశం లభించింది.

నా అవతార వ్యక్తీకరణ జరిగినప్పుడు దేహాత్మవాదము సన్నగిల్లుతుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. నేల నాలుగు చెరుగులా వ్యాపిస్తుంది. ఐతే, కొంతకాలం పోయాక మళ్ళీ భౌతిక వాదము తలెత్తుతుంది. దైవచింతన వెనకపడుతుంది. సృష్టి ఆదినుంచి ఇలానే జరుగుతోంది. కొంతకాలం భౌతిక వాదానిది పైచేయయితే మరికొంతకాలం ఆధ్యాత్మిక శక్తిది పైచేయి.

ఇది అంతే.

ఇలానే జరుగుతూ ఉంటుంది. ఎప్పుడూ ఇదొక అనంత యాత్ర.

నేను కొన్ని కట్టుబాట్లు పెట్టాను.

సృష్టి వ్యవహారాల నిర్వహణ కోసమని ఈ నియమాలు చేశాను. నేను పెదవి కదిపి మాట్లాడగానే ఆధ్యాత్మికవాదానికి మంచి వూపు లభించి సర్వే సర్వత్రా వ్యాపిస్తుంది. ప్రకృతి నిర్వహణ కోసం నేను పెట్టిన చట్టము అప్పుడు నిరర్ధకమవుతుంది. ఐతే,ఇది కొంతకాలము మాత్రమే. ఆధ్యాత్మిక వాదము కొంచెము కొంచెంగా తగ్గుతూపోయి మళ్ళీ భౌతిక వాదానికి అగ్రపీఠం లభించడంతో సృష్టి నియమాలు మళ్ళీ వాడుకలోకి వస్తాయి.

ఎలాగంటే, పిల్లలు ఆడుకుంటారే, అటు-ఇటు ఊగిసలాడే బల్ల. వొక ప్రక్క పైకి వెడితే రెండోప్రక్క క్రిందకు వచ్చినట్లు. (బాబా ఈ మాటలు చెప్తూ తన అక్షర ఫలకాన్ని కాసేపు వో ప్రక్కకు, ఇంకాసేపు మరో ప్రక్కకు వొంచి చూపించారు.) అలజడి, అరాజకము తారస్థాయిని చేరుకోగానే నేను అవతరిస్తాను.

నా అవతార వ్యక్తీకరణతో దైవ చింతన ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతుంది అన్నారు.

బ్రహ్మైక్య సిద్ధి అనే మహాద్భాగ్యం ఎందుకు ఆలస్యంగా దొరుకుతుంది ?

ఇది ఒకరి ధర్మ సందేహం. బాబా చిరునవ్వు నవ్వారు. మీరు నాతో వొకరైతే ఏమి కావాలి ? కాలంతో పనేమైనా ఉంటుందా ? ఉండదు కదా ! అన్నారు.

మానవ రూపంలో ఉన్నప్పుడు నా మండలివారై నన్ను ప్రేమించగల్గుతున్న మీరు ఎంత అదృష్టవంతులో కదా!! అన్నారు.

ప్రభువు కోసం పరితపించడము, ఎదురు చూడడము కూడా ఒక అనిర్వచనీయమైన అనుభూతని పేర్కొన్నారు. భగవంతునితో ఎడబాటువల్ల కలిగే వేదన మాటలకు అందని మూగ రోదన. దీపం చుట్టూ తిరిగే పురుగు చివరకు దీపం మంటలోపడి మరణించాలని కోరుకుంటుంది.

అలానే, భగవంతుని కోసం పరితపించే భక్తుడు భగవత్ప్రేమలో పిచ్చివాడై పోతాడు.

హాఫీజు సంగతి మీకు తెలుసు కదా ! భగవంతుని ఎంతో గాఢంగా ప్రేమించేవాడు. ప్రభువుని విడిచి ఐదు నిమిషాలు కూడా వుండలేక పోయేవాడు. ప్రభువు కురులను కూడా ముద్దాడేవాడు. అంతటి తపన, భక్తి, ప్రేమ ఉండాలి ఎవరికైనా.

ప్రేమాగ్ని అంతగా ఉండాలి.

భగవంతుడు కనిపించకపోతే నిమ్మకు నీరెట్టినట్లు ఊరుకోకూడదు. భగవంతుడిని వెతికి పట్టుకోవాలన్న తపన అవసరం.

నా విశ్రాంతి విషయానికి వస్తే, చెప్పాను కదా, నాకు రెస్టు తీసుకోవాలని ఉన్నా ప్రకృతి అనుకూలించడం లేదు.

ఎండ లేదు. వర్షము పడుతోంది. ఎందువల్లనంటే మాయ ప్రభావం ప్రతిచోటవుంటుంది. ఆధ్యాత్మికతపైనా మాయ తన శక్తిని, బలాన్ని ప్రదర్శిస్తుంది. మరి నేను ఇప్పుడు పనిచేయకుండా ఉంటే ఆధ్యాత్మిక శక్తులు విశ్రాంతిని తీసుకుంటాయి. ఇదే అదనుగా మాయ పేట్రేగిపోతుంది. మరి నేను ఏదో నా విశ్రాంతి కోసమని





మాయను ఢీ కొడితే మాయ ప్రభావాన్ని అడ్డుకుంటే, ఏముంది, మాయని నియంత్రించే ప్రకృతి నియమాలకు భంగము వాటిల్లుతుంది.

ఇది సరే కాని, రేపు వో సంఘటన మిగుతుంది. అందువల్ల నాకు రెస్టు దొరుకుతుంది. మనము ఆహా, అతగాడు ఎంత మంచివాడో అన్న గ్రామఫోను రికార్డు వేసుకుని సరదాగా వింటాము.

మీరే చూస్తారు కదా.

ఏమి జరుగుతుందోనని బాబావారు అన్నారు.

మే 28వ తేదీన కాస్తంత జల్లుపడింది. అప్పటినుంచి మళ్ళీ వర్షపుచుక్కపడితే వొట్టు. ఎండమాడ్చేస్తోంది. బాబా ఏమనుకొన్నారో ఏమో, జూన్ నాలుగవతేదీన పెద్ద ఆదీని పిలిచి, **'వర్షమా, దిగిరావే'**, అని గట్టిగా అరవు అన్నారు.

ఇక్కడకాదు, అలాబయటకి వెళ్ళి గట్టిగా అనాలి అని స్పష్టం చేశారు. బాబా చెప్పినట్లే ఆదీ చేశాడు. గట్టిగా అరవాలయ్యా అంతనీరసంగానా? నీ మాట అరుపులా వినిపించకుడదు. వో ఆజ్ఞలా వులిక్కిపడేట్లు చెప్పాలి. అని బాబా అన్నారు.

బాబా మాట పెద్ద ఆదీకి శివాజ్ఞ. బాబా సేవలో, ప్రేమలో మునిగిపోయాడు. బాబా చెప్పినట్లు చేయటం తప్ప మరోటితెలీదు ఆదీకి.

ఆమాటకు వస్తే మండలి వారందరికి కూడాను.

సరే, బాబా ఆజ్ఞ ప్రకారం, బయట నిలబడి, **"వర్షమా, దిగిరావే' దిగిరావే'**, అని రెండుసార్లు ఆర్డరు పడేసి, ఆదీ లోపలికి వచ్చాడు. అంతే, చల్లని గాలి వీయటం మొదలయింది. నల్లటి మేఘాలు ప్రత్యక్షమయినాయి. వో అరగంటకి వర్షం మొదలయింది.

మర్నాడు అంటే, జూన్ 5వ తేదీన (1927) అందరూ ఔరంగాబాద్‌కి బయలుదేరారు. బాబాకి కాస్తంత నలతగావుంది. నాకేమీ ఫరవాలేదు. కదలండి అంటూ అందర్నీ ఐదున్నరకే లేవదీశారు. మొదటి మజలి నగర్‌లోని ఖుస్రూ క్వార్టరు. అక్కడ అల్పాహారం తీసుకొన్నారు. ఔరంగాబాద్ దారిలో ఎల్లోరా గుహలుచూశారు. ఆ ప్రక్కనే వున్న ఖుల్దాబాద్‌లో టీ త్రాగారు. ఖుల్దాబాద్ విశిష్టత మీకు తెలుసా పాఠకమహాశయా! షిర్డిసాయి గురువు జర్జా రీజర్ బక్ష్ సమాధి ఆ వూళ్ళోనే వుంది. ఈ సంగతి బాబా స్వయంగా చెప్పారావేళ మండలివారికి బక్ష్, సాయి సమకాలికులు కారు. బక్ష్ వెలిసిన కొన్ని వందల సంవత్సరాలకి సాయి పుట్టాడని చరిత్ర చెప్తోంది. మరి అటువంటివాడు సాయికి గురువు ఎలా అవుతాడు. ఈ ధర్మ సందేహాన్ని బాబానే స్వయంగా తీర్చారు.

సాయి పూర్వజన్మలో బక్ష్ శిష్యుడు. గురుసేవలో తరించాడు. ప్రభువు కృపకి పాత్రుడయ్యాడు. ఐతే, ఆ కృపలో చరితార్థుడు కావటానికి ఏడువందల సంవత్సరాలు పట్టింది. సద్గురువుల కృప ఎలా వుంటుందో మీరు వూహించ లేరు. సద్గురువుల కృప ఎంతగొప్పదో మీకు తెలియదు. జర్జారీ జర్ బక్ష్ అంటే సంపదలకే సంపదలనిచ్చే దాత అని అర్థం. ఆయన సార్థకనామధేయుడు. సాయిని తన వరాలతో ముంచెత్తాడు. అని బాబా వివరించారు.

బక్ష్ సమాధి దర్శించి అంజలి ఘటించి మండలి వారు మెహెరాబాద్‌కి ఆ రాత్రి వాపసువచ్చారు. దారిలో ఖుస్రూ క్వార్టరు దగ్గర కాసేపు ఆగారు. భోజనం చేశారు అక్కడే.

జర్జారీ జర్ బక్ష్ వల్లనే సాయికి బ్రహ్మైక్యం సిద్ధించింది అని చెప్తారు. ఖుల్దాబాద్‌కొండ గుహల్లో సాయి తపస్సు చేసుకొంటుంటే, ఆ దివ్యానుభూతి ప్రాప్తమయిందిట. బ్రహ్మైక్యం స్థితి నుంచి మానవస్థితికి సాయిని తీసుకువచ్చిన ఘనత అక్కలకోట మహరాజ్‌ది. సాయిని సద్గురువుగా తీర్చిదిద్దినది అక్కలకోట స్వామిగారు అని అంటారు. వీరిద్దరు అంటే జర్జారీ జర్‌బక్ష్, అక్కల కోట స్వామి కాకుండా సాయికి మరో గురువున్నారు. ఈ మూడో గురువుపేరు- గోపాలరావు.

జూన్ ఆరవ తేదీన (1927) ఎండ మాడ్చేసింది. విష్ణునీ, వామన్ టైలర్‌కీ కబురు పెట్టారు బాబా. వారిద్దరూ ఆయన సమక్షంలో హాజరయ్యారు. మొన్న ఆదీ గట్టిగా అరవలేదు. వానా వానా రావయ్య అని అలా మీరిద్దరూ గట్టిగా అరవాలి. సూర్యుడు వెళ్ళి పోవయ్యా, వెళ్ళిపోవయ్య' అని అనండి అన్నారు. వాళ్ళిద్దరూ బయటనిలబడి బాబా చెప్పినట్లే చేశారు. మొన్నటిలాగే ఈ వేళ కూడా వర్షంపడింది. అప్పుడు గడియారం నాలుగు కొట్టింది.

నుస్సేర్వాన్జీ భరూచా అనే పార్శీ వ్యక్తికి బాబా దర్శన భాగ్యం ఈ మధ్యనే దొరికింది. వయస్సులో పెద్దవాడు. జెస్సావాలా కుటుంబానికి తెలిసినవాడు. వాళ్ళస్నేహితుడు అన్నాతప్పులేదు. అక్బర్ ప్రెస్ భవనంలో జెస్సావాలా పిల్లలకి నవజ్యోత్ వేడుక చేసిన సంగతి పాఠకులకి గుర్తుందికదా. ఆ వేడుక నాడు బాబా స్వయంగా వచ్చి, జెస్సావాలా పిల్లలని ఆశీర్వదించిన సంగతికూడా మీకు గుర్తుందికదా. అప్పుడే నుస్సేర్వానుజీ బాబా దర్శనం చేశాడు.

రోజూ మెహెరాబాద్ రాసాగాడు. నగర్‌నుంచి నడుచుకొంటూ వచ్చేవాడు. బాబా దర్శనం చేసేవాడు. బాబా నుస్సేర్వాను తలపై చేయిపెట్టి ఆశీర్వదించేవారు. భగవత్ప్రేమ కోసం పరితపించమని హితవు చెప్పేవారు. ఇలా చాలా రోజులు నుస్సేర్వాన్ మెహెరాబాద్‌కి





రావటం, బాబా ఆశీస్సుల్ని పొందటం రోజువారీ కార్యక్రమమయింది.

మరి ఇంతలో ఏమయిందోకానీ, ఆపార్శీ పెద్ద మనిషి పిచ్చివాడిలా తిరగసాగాడు. వొంటిన బట్టలు వుండేవికావు. కోపంతో మండిపోతూ కనిపించేవాడు. ఎవరైనా శాంత పరచబోతే వాళ్ళని రాళ్ళతో కొట్టేవాడు.

నుస్సేర్వాను సంగతి బాబా చెవినవేస్తే, ఆయన ఏమన్నారోతెలుసా, ఉగ్రనర సింహమూర్తిలా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. ఉద్రేకాలను, ఉద్వేగాలను అదుపులో పెట్టుకోవాలి.

ఉద్వేగంకానీ, ఉద్రేకంకానీ చెలియలికట్ట త్రెంచుకుని ప్రవహించేనదులుగా మారకూడదు. ఇంకొకపని కూడా చేయాలి. అది ఏమిటి అంటే, మనస్సుని భగవంతుని కేసి ముళ్ళించాలి. ఇది ఒక్కరోజులో అయ్యే పనికాదు. నెమ్మది నెమ్మదిగా కొంచెం, కొంచెంగా ప్రయత్నిస్తూ భగవంతునికి మనస్సును సమర్పించాలి. అప్పుడే, ఆధ్యాత్మిక మార్గంలో వెళ్ళగలుగుతారు. లేకపోతే అదుపులేని ఉద్రేకాలు ఉద్వేగాలవల్ల లేనిపోని వికారాలు ఎదురవుతాయి. మీరు నవ్వులపాలు అవుతారు. మరో మాటలో చెప్పాలంటే, ఆధ్యాత్మిక మార్గంలో ఒక్క అడుగు ముందుకు వెళ్ళలేరు సరికదా పిచ్చివాళ్ళవుతారు. శేషజీవితాన్ని పిచ్చి ఆస్పత్రిలో గడపాల్సివస్తుంది.

ఇంకొకమాట. వీరందరూ, అంటే, మతిస్థిమితం లేనట్లు, కోపంతో వూగిపోతున్నట్లు కన్పిస్తున్న వీరంతా, మంచి వాళ్ళు. ప్రేమించేతత్వం వీరిసొత్తు. సత్యాన్వేషణ చేయాలన్న తపన కూడా ఎక్కువ వీరికి. ఐతే, ఉద్వేగాలని, ఉద్రేకాలనీ అదుపులో పెట్టుకోకపోతే, వీళ్ళకి వొరిగేది ఏమీ వుండదు.

వామన్ సబ్నవీస్, కిసాన్‌ల మాదిరిగా తయారవుతారు. వామన్, కిసాన్‌లు కూడా ఉద్వేగంలో కొట్టుకుపోయారు. పెద్ద కెరటంలా ఉద్వేగంగాలేచి పడుతుంటే, ఏంచేయాలో పాలుపోలేదు ఇద్దరికీ. అంతే ఎక్కడ లేని వైరాగ్యంలో మునిగిపోయారు. ఎన్ని రోజులు? కొద్ది రోజులే. ఆ తర్వాత వైరాగ్యానికి గుడ్‌బై చెప్పి ప్రాపంచిక విషయాలో పడిపోయారు. మరి మీరు ఏంచేయాలి. ఇందువల్ల భగవంతుని పై మనస్సును లగ్నంచేయండి. ఉద్రేక, ఉద్వేగాలను అదుపులో పెట్టుకొనండి, అని బాబా శెలవిచ్చారు.

బాబా జోపిడీలో వుంటున్న సంగతి పాఠకులకి తెలుసు కదా! ఆ పాక చుట్టూ పూల చెట్లు నాటితే, అదొక నందనోద్యానవనంగా మారదూ. ఆ మాటనే గుస్తాద్‌జీతో బాబా అన్నారు. జోపిడీ వరండాలో పడుకొంటున్నాడాయన. జోపిడీ తోటకి 'మెహెర్ గార్డెన్' అని బాబా పేరు పెట్టారు.

మెహెరాబాద్‌లో వో చిన్న ఎడ్లబండివుంది. ఆ బండిపై బాబా మెహెరాబాద్‌లో తిరిగేవారు అప్పుడప్పుడు. ఇదొక పంజాబు మెయిల్ (బొంబాయి నుంచి పంజాబు వేళ్ళే రైలు అనే వారు బాబా. పంజాబు మెయిల్‌ని మార్చి, మెహెరాబాద్ స్పెషల్ అని పెట్టారు. ఎందుకంటే ఇప్పుడు ఆ బండి పైననే అ పూల కండీలు వస్తున్నాయి. ఈ పని జూన్ 10వ తేదీన మొదలయింది.

ఆ వేళ బాబా మెహెరాబాద్ స్పెషల్‌లో కాసేపు కూర్చొన్నారు. మెహెరాశ్రమం వరకూ అందులోనే వెళ్ళారు. ఫ్యామిలీ క్వార్టర్లలో మెహెరాశ్రమం నడుపుతున్న సంగతి పాఠకులకి గుర్తుందికదా!

అప్పట్లో బాబా మండలివారితో రాత్రి పూట అత్య-పత్య ఆడేవారు. ఒకోసారి రాత్రి పదింటివరకూ పెట్రోమాక్సు వెలుతురులో ఆడటం జరిగేది.

జూన్ 10వ తేదీన నగర్‌లో సాధే పిల్లవాడికి ఉపనయనం జరిగింది. ఆ వేడుకకి బాబా హాజరయ్యారు. పిల్లవాడినీ, తల్లిదండ్రులనీ ఆశీర్వదించారు. రాయా ఇంటికి వెళ్ళారు. వాళ్ళ ఆనందానికి ఆ వేళ పగ్గాలు లేవు.

సదాశివ అత్తగారు, విష్ణు తల్లి కాకూబాయి, నవల్ అత్తగారు రూపమయి, కరాణి, ఆ రాత్రి జూన్ 10వ తేదీ మెహెరాబాద్‌కి వచ్చారు. రూపమయి తన ఇద్దరు కొడుకుల్ని తీసుకువచ్చింది. పెద్దాడు బనాజికి 15 ఏళ్ళు చిన్నాడు దిన్సీకి 12 ఏళ్ళు. 'నా పిల్లల్ని మెహెరాశ్రమంలో చేర్చుకో బాబా, అని ఆమె బాబాని అర్థించింది.

బాబా వారు సరేనన్నారు.

11వ తేదీ బక్రీద్. ఇది ముస్లిమ్‌ల పండగ. ఆ వేళ ముస్లిమ్ విద్యార్థులకి బాబా కొత్త బట్టలు ఇచ్చారు. పిల్లలు అందరికీ మిఠాయి పంచారు.

మర్నాడు అంటే 12వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు బాబా జోపిడీలోకి వెళ్ళారు. ఎదురుగా జాల్ కనిపిస్తే, వర్షం ఆగాక బయటికి వస్తానని చెప్పారు. జాల్‌కి నవ్వువచ్చింది. ఇప్పుడు మిట్టమధ్యాహ్నం ఎండమాడ్చేస్తుంటే, బాబా వర్షం తగ్గాక వస్తానంటారేమిటని ముక్కున వేలువేసుకొన్నాడు. అప్పుడు అకాశంలో కనుచూపుమేరలో మేఘాలు కన్పిస్తే వొట్టు. ఐతే, బాబా జోపిడీలోకి వెళ్ళిన కాస్సేపటికి వర్షపు చినుకులు మొదలనాయి. చూస్తూండగా వర్షం జోరు అందుకుంది. గంటకి పైగా ధారాపాతంగా వర్షం కురిసింది.

బాబా తల్లి షిరిన్ మాయి చెల్లెలి పేరు భాను. కరాచీలో వుండేది. ఆమెను భానూ మౌసి అని పిలిచేవారు. మౌసి అంటే పిన్ని అని అర్థం. ఆమె పిల్లలు- మేర్వాను, హోమీ- బాబా దగ్గర వుంటున్నారు. మెహెరాశ్రమం స్కూల్లో చదువు కుంటున్నారు.





పిల్లల్ని చూడాలనిపించి జూన్ 13వ తేదీన భానూమౌసి మెహెరాబాద్ వచ్చింది. పిల్లలు చక్కగా చదువుకుంటున్నారని సంతోషించింది. ఆ వేళ సాయంత్రమే ముంబాయి వెళ్ళి పోయింది.

పెళ్ళిచేసుకొని ధాకే ఆ వేళ తిరిగివచ్చాడు. డ్యూటీలో చేరాడు.

నుస్సేర్వాన్‌జీ భరూచా వింతగా ప్రవర్తిస్తున్న సంగతి మీకు తెలుసు కదా! అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. ఇహ అతడిని వదిలేస్తే లాభంలేదనిపించి అతని హితులు, నుస్సేర్వాన్‌ను బాబా దగ్గరకి 12వ తేదీన, 13వ తేదీన తీసుకువచ్చారు. బాబా అతడిని చివాట్లు పెట్టారు. అన్వేషణకు నీ ప్రవర్తన తోడ్పడదు. ఈ సంగతి గుర్త పెట్టుకో. అరుపులు, కేకలు మాను. వొళ్ళు దగ్గర పెట్టుకుని మసులుకో. లేకపోతే నీవింత ప్రవర్తన వల్ల నీ వాళ్ళని కష్టపెడ్తావు. జోరాస్ట్రుష్ట వంటి సద్గురువులు ఏంచెప్పారో తెలుసు కదా! నీవల్ల ఇతరులకి సంతోషం కలగాలన్నది వారి సందేశం. అది మరచిపోకు. సత్యాన్వేషణ నీ ధ్యేయం కాబట్టి నేను నీకు సహాయంచేస్తాను. అదీ ఎందుకంటే శారీరకంగా బాగా యాతన పడ్డావు కాబట్టి అన్నారు.బాబా మీ దగ్గర కొద్ది రోజులు వుంటానని నుస్సేర్వాన్‌జీ ప్రాధేయపడ్డాడు. బాబా సరేనన్నారు. అతని బాగోగులు చూడమని ఛాన్జీకి చెప్పారు.

జూన్ 14వ తేదీన రుస్తుమ్, రావ్ సాహెబ్‌లకి బాబా కొత్త పని అప్పగించారు. ప్రతిరోజూ రాత్రి 8 గంటలకి తనతోపాటు మెహెరాశ్రమంకు రమ్మని వారిని ఆదేశించారు. ఎందుకట? పిల్లలకి ఆధ్యాత్మిక సంగతులు చెప్పాలనుకొంటున్నాను.

వీటిని పరిషియన్‌లో తర్జుమా చేసే బాధ్యత రావ్ సాహెబ్‌ది. గుజరాతీలోకి మరాఠీ భాషలోని అనువదించే పని రుస్తుం చేయాలి అన్నారు. ఈ కొత్తపని ఇవ్వాళ్టి నుంచి కాదు వచ్చేనెల జూలై ఒకటినుంచి చేయండి అని చెప్పారు.

కొందరికి మోతుబరి పూనా జొరాస్ట్రియన్లు మెహెరాబాద్ రావాలన్న కోరిక పుట్టింది. బాబా దర్శనం చేసుకోవాలని వుందని కబురు పంపారు.

బాబా మండలిలో చాలామంది జొరాస్ట్రియన్లు. మరి వారికి పూనా నుంచి వచ్చిన కబురు సంతోషం కల్గించింది. లబ్ధప్రతిష్టులు, ప్రముఖులు అయినవారు వస్తామంటే ఆనందం సహజమేకదా. అందుకని ఎంతో గొప్పగా, మరింత ఆనందంగా బాబా చెవిని వేశారా సంగతి. బాబావారు వాళ్ళ మాటల్ని పెద్దగా పట్టించుకోలేదు. సరికదా వాళ్ళ మనస్సుకి హత్తుకొనే మాట చెప్పారు. "కొంచెం వోపిక పట్టండి. మీరే చూస్తారు ఏమవుతుందో. నాయకులు, ప్రముఖులు, కీర్తి ప్రతిష్ఠలు పొందినవారు చాలామంది నా దగ్గరకు వస్తారు. ఎప్పుడు వస్తారని అంటారా ఫలానా టైమ్‌లో అని చెప్పను. వాళ్ళ రాకకి తగిన సమయం వస్తుంది. అప్పుడు ప్రత్యేకమైన పిలుపు లేకుండా వారంతట వారే

వస్తారు. నేనేవో మహత్తులు మహత్యాలు చేస్తాననీ వాళ్ళ అభీష్టం నెరవేరుస్తానని కాదు. వాళ్ళంత వారుగా వస్తారు. ఐనా, గొప్ప వాళ్ళు ఎప్పుడొస్తారన్న చింత మీకెందుకు? ఎవరయినా ఎప్పుడైనా రావచ్చు. పేరున్నా పేరు లేకపోయినా వాళ్ళంతట వాళ్ళు వస్తేనే ఇక్కడ మెహెరాబాద్‌లో సాదర స్వాగతం లభిస్తుంది", అని బాబా స్పష్టం చేశారు.

ఎంతగా పలుకుబడివుంది, ఎంత మందిలో పేరు నానుతోంది అన్న కొలబద్ద నిజంగా గొప్ప వాళ్ళకి వర్తించదు.

రాజకీయాల్లో, సంఘసేవలో పేరు ప్రఖ్యాతులు ఇట్టే వస్తాయి. అందుకనే రాజకీయ వేత్తలు, సంఘసేవకులకి ప్రముఖుల జాబితాలో చేర్తారు. కానీ నలుగురి దృష్టిలో పడని నిజమైన కార్యకర్తలు వేలాదిమంది వున్నారు. తమ కష్టనష్టాలని వోర్పుతో ఎదుర్కొంటూ సంఘసేవ చేస్తున్న వారెందరో. అటువంటి వారితో పోలిస్తే వేలమంది గాంధీల ప్రతిభకూడా దిగదుడుపే అనాలి. సర్దార్ పటేల్ వంటి స్వాతంత్రయోధులు ఎంతటివారయినా వీరిముందు తులతూగరు. ఐతే, వీరందరూ అనామకులుగానే మిగిలిపోవచ్చు. వీరి సేవా నిరతి నలుగురి దృష్టికి రాకపోయినా వీరేనిజమైన వజ్రాల వంటివారు. గాంధీ కంటే పదిరెట్లు ఎక్కువగా ఉపవాసదీక్ష చేయగలదిట్టలు వారు. ఆర్భాటం చేయకుండా నవ్వుతూ ఉపవాస దీక్షపద్తారు వీరంతా. ఈ వైనం ప్రపంచానికి తెలీదు. ఇదే వో గాంధీగారో, వో సర్దార్ పటేల్ గారో, ఐదు రోజులు ఉపవాస దీక్షపడితే అది సంచలనవార్త అవుతుంది. పత్రికలు పతాక శీర్షికల్లో వ్రాస్తాయి. దేశమంతటా తెలుస్తుంది. ఎందుకంటే ఇది లోక రివాజు కాబట్టి. ప్రముఖులు చేసే ప్రతి పనికీ పత్రికలు అద్దంపడ్తాయి కాబట్టి. అని వివరించారు.

గాంధీ మహాత్ముడిని దర్శించాలని వో జర్మన్ మహిళ వువ్విళ్ళూరింది. ఎందుకట. మహాత్ముడు గొప్ప ఆధ్యాత్మిక గురువు అని ఆమె అనుకొన్నది. మరి మహాత్ముని సందర్శనతో ఆశాభంగం ఎదురైంది. ఆ మహిళకు ఈ మాట బాబాకి చెపితే, ఆయన ఏమన్నారో తెలుసా?

గాంధీని దర్శించి భంగపడటం మంచిదే. చేదు అనుభవాలవల్ల మేలు జరుగుతుంది. ఆధ్యాత్మిక మార్గంలో వెళ్ళాలంటే, శక్తికి ఎదురు దెబ్బ తగలాలి. అప్పుడే అయినదానికీ కానిదానికీ అతిగా అలోచించే అలవాటు తగ్గుతుంది. చేదు అనుభవాలవల్ల మరో లాభం లేకపోలేదు. మనకి తెలియకుండానే మనస్సు సరైన మార్గం వైపుకి మళ్ళుతుంది. ఆ దారిలో చక్కని మార్గదర్శకుని చేరతారు అని చెప్తూ, బహుశా ఆ జర్మన్ మహిళ సాకోరి వెళ్ళి ఉపాసినీ మహరాజ్‌ని దర్శించి వుంటే ఆధ్యాత్మికంగా లాభ పడివుండేదని వ్యాఖ్యానించారు. ***(సశేషం)***





## మెహెరాబాద్‌లో ప్రతిపాదిత ఆంధ్రా గెస్ట్‌హౌస్

# భైరమంగళకు పాదయాత్ర

**అక్టోబరు 18 ఉదయం 7 గంటలనుండి**

బెంగళూరుకు సమీపంలోని చిక్కబనావారా నుండి భైరమంగళ వరకూ అక్టోబరు 18 ఉదయం 7 గంటలనుండి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శ్రీ ఎ.ఎన్.రాజగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పాదయాత్ర అవతారుడు జరిపిన "నవజీవనం" (1949 అక్టోబర్ 16 -1952) పురస్కరించుకుని చికబనావారా నుండి 2008 అక్టోబరు 18 ఉదయం 7 గంటలకు ప్రారంభమై అక్టోబర్ 19 (ఆదివారం) ఉ.11 గంటలకల్లా భైరమంగళకు చేరుకునేలా ఏర్పాటు చేసినట్లు శ్రీ రాజగోపాల్, ఫోన్-9845697738 తెలిపారు.

పాదయాత్రలో పాల్గొనగోరువారు అక్టోబరు 17 నాటికి చికబనావారా చేరుకునేలా ప్రయత్నించాలని ఆయన అన్నారు. పాదయాత్ర పొడవునా అవతారుని నామ సంకీర్తనలతో భజనలతో కొనసాగుతుంది. బాబా ప్రేమికులందరూ విశేష సంఖ్యలో వీలు చూసుకుని తప్పక పాల్గొనాలని ప్రతి బాబా సెంటర్‌లో ఈ ప్రకటన చేయాలని ఆయన కోరారు. విచ్చేసే ప్రేమికులందరికీ భోజన, బస ఏర్పాట్లు ఉచితంగా చేశామని, మరిన్ని వివరాల కోసం Mohan Rao .P , Flat No.142, 4th Block, Janapriya Nivas Apartments, Heseraghatta Road, Near Chikkabanavara Rly Station, Chikkabanavara, Bangalore- 560 090, Ph: 9986354805, Email: meherpremkutir@gmail.com. సంప్రదించాలని అన్నారు. వీలు చూసుకుని ముందుగా ఏర్పాట్లు చేసుకోవల్సింది.

# మెహెర్ ప్రేమికుల మెగాడైరీ

మెహెర్‌ప్రేమికుల ఆంధ్రా మోగాడైరీ, మెహెర్ ప్రేమికుల భారత్ మెగాడైరీ తయ్యారుచేయాలని సంకల్పించడమైందని శ్రీ బి.క్రిష్ణయ్య అన్నారు. కావున ప్రేమికులు దయతో తమ పూర్తి చిరునామాలను పోస్టుకార్డుపై రాసి బి. క్రిష్ణయ్య, ఫ్లాట్ నెం. 71, వాహినినగర్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్, Ph: (R) : 27897163, cell: 9908210580. e-mail: krishna-budde@yahoo.co.in పంపవల్సింది. మెగా డైరీ సమాచారమంతా లభిస్తే దాన్ని అచ్చువేసి ఉచితంగా అందరికీ అందజేస్తానని క్రిష్ణయ్య అన్నారు. అన్నింటికీ ఆలస్యం కూడదు సుమీ!!





బాబా సందేశం

# నిజదర్శనము

*అనువాదం -బాలగోపాల భాస్కర రాజు*

నేను మీ మధ్య నుండుటకు నాకు చాలా ఆనందంగా వుంది. నా ప్రేమికులలో కొందరి ప్రేమ, నేడు మీ అందరిని నా దర్శనం కోసం ఇచ్చట సమావేశపరచింది.

కాని నా నిజదర్శనము అంత సులభమైనది కాదు. నాకు చాలా దగ్గరగా నుండి, నన్ను చూచి, నాకు నమస్కరించి, నాకు పండ్లు, పూలను సమర్పించి, నాకు ప్రణమిల్లిన తరువాత మీమీ ఇండ్లకు తరలిపోవడము ఎంతమాత్రమూ నన్ను దర్శించినట్లు కాదు.

మీరు కళ్లారా నన్ను చూచినా, నా నిజదర్శనమును పొందినట్లు కాదు- లోకాచారం ప్రకారం మీరు నన్ను దర్శించిననూ, నా నిజస్థితిని క్షణికమైనను దర్శించినట్లు కాదు.

నా నిజదదర్శనమంటే నన్ను కనుగొనడమే.

**నన్ను కనుగొనే మార్గం ఏమంటే- నాలో మీ నివాసమును కనుగొనడమే, నాలో మీ నివాసమును కనుగొనడానికి ఒకే ఒక నిశ్చయమైన మార్గం ఏమంటే నన్ను ప్రేమించడమే.**

నేను మిమ్ములను ప్రేమించినట్లుగా మీరు నన్ను ప్రేమించవలెనంటే – నా అనుగ్రహాన్ని స్వీకరించుటకు అర్హులైవుండాలి. నా అనుగ్రహము మాత్రమే దివ్య ప్రేమ అనే కానుకను ప్రసాదించగలదు.

నా అనుగ్రహమును స్వీకరించడానికి, నీవు విధిగా హృదయ పూర్వకముగా నాయందు చెక్కు చెదరని విశ్వాసము గల స్థిరమైన పునాదిగల్గి విధేయడవై వుండాలి.

మీరు స్వతః పూర్తిగా శరణాగతులు కాగల్గినప్పుడు, నేను కోరినట్లుగా మీరు యాదృచ్ఛికంగా నాకు విధేయులు కాగలరు. కాబట్టి నా ఇచ్ఛ మీకు శాసనం అవుతుంది, నా ప్రేమ మీ ఉనికిని పోషిస్తుంది.

యుగాంతరములందు అనేకమంది అట్టి శరణాగతి కోసం తపించుతూ వుంటారు. కాని చాల తక్కువమందే నేను కోరినట్లుగా నాకు పూర్తిగా శరణార్థులు కావడానికి నిజంగా ప్రయత్నిస్తూనే వుంటారు.

అట్టి విజయుడు చిట్టచివరకు నన్ను కనుగొనడమే కాక, తాను (నేను) గా భగవంతుడు అయిపోయి జీవిత పరమార్థమును అనుభవిస్తాడు.

ఈ అసంఖ్యాకమైన ప్రజా బాహుళ్యంలో మీ అందరిని గ్రహించవలసినదిగా నేను కోరుతూవున్న దానిని ఏ ఒక్కరైనా గ్రహించి వుంటే నేను మీ మధ్యనున్న నా ఉనికి యొక్క ప్రయోజనం నెరవేరినట్లే, మీ అందరికీ నా ఆశీస్సులు.

# మెహెరీశుని కొనియాడవలె

**-బి.వాసుదేవరావు**

**మచ్చిత్తా మద్గతప్రాణాః బోధయంత పరస్పరం**
**కథయంతశ్చమాం నిత్యం తుష్యంతి చరమంతిచ**

నా భక్తులు తమ చిత్తములను, తమ ప్రాణములను నాకే ధారాదత్తము చేసి, నా మహత్యము, లీలలను, కథలు కథలుగా ఒకరికొకరు చెప్పుకుంటూ, ఆడుతూ-పాడుతూ అందేరమిస్తారు. భగవద్గీతయందు, విభూతి యోగంలో శ్రీకృష్ణ పరమాత్మ, ఈ విషయాన్ని చెప్తాడు.

ఆ కృష్ణ పరమాత్ముడే, ఇప్పుడీ యుగానికి అవతారుడుగా మెహెర్ ప్రభువై వెలసినాడు. ఆయన నెరపిన అవతార ఘట్టాలు, చేసిన పనులు- నుడివిన సందేశాలు, మననం చేసుకుంటే హృదయం పులకరించిపోతుంది. అందుకు సర్వదా మనమెల్లప్పుడూ ప్రభువు నెరపిన ఘట్టాలను, - జరిగిన సంఘటనలను - ఇచ్చిన సందేశాలను గుర్తుచేసుకోవడమే గాకుండా, నిరతము బాబా ప్రేమికులు, వాటిని ఒకరికొకరు కథలుగా- లీలలుగా చెప్పుకుంటూ, అందలి ఆనందాను భూతులను పొందాలి. మనమేది చేసినా- చెప్పినా అది మెహెరావతారుని ఉన్నతోన్నత స్థితిని చాటవలె. బాబా ప్రేమికులకు సహజంగా చిత్తంలో రేగే ఆలోచనలకు, శంకలకు తక్షణమే జవాబుగా అనుగుణమైన బాబా సందేశము స్ఫురిస్తుంది. ఆలానుడివిన బాబా అమూల్యమైన, పలుకులను చూద్దాం.

బాబా, నేనెంతో నీతి నిజాయితిగా అంకిత భావంతో, నాకర్తవ్యాన్ని నిర్వర్తించినప్పటికి, నేను సంతోషంగలేను.

ఇందుక నేనెవరిని నిందించాలి. భగవంతుడు, ఈ నా బలహీనతను అలుసుగా తీసుకుంటున్నాడా?" అని అంటాడు ఒక ప్రేమికుడు. దానికి బాబా "నీ ముక్కు సూటి తనానికి చాలా సంతోషము. నీవు ఇంకా పరిణితి చెంది, ఆ నిజాయితి స్థాయికి చేరుకోవాలి, దేనివల్లనైతే నీ పరిస్థితుల గురించి ఇతరుల నిందించలేనని తెలుసుకో గలవో"- ఒక వేళ ఎవరినైనా నిందించాలను కుంటే నన్నే నిందించు ఎందుకంటే ఈ సృష్టిలో ప్రతీది నావల్లనే జరుగుతోంది కాబట్టి. కాని దీని వెనక, నీయందు నాకున్న ప్రేమ, కరుణ- ఇవి, నీకు ఊహాతీతాలు నీవు బాధల నాహ్వానించాలని, నా అర్థంకాదు, కాని బాధలకు వెరవవద్దని బాబా చెప్తారు. "నిత్యమైన సత్య పదార్థము తప్ప ఇతరమైన దేదిగూడా నీకు సంతృప్తినివ్వజాలదు.





ఏమాటలైతే సత్‌మూలమునుండి వెలువడుతాయో, అవి నిజమైన అర్థాన్నిస్తాయి. ఎప్పుడైతే మానవులు ఈ మాటలను తమకు తాముగా చెప్తారో అవి అర్థహీనము లౌతావి.

సద్గురువు, నీకో చుక్క నీటిని ఇవ్వటంలో అభిరుచి చూపించడు. ఎప్పుడైతే ఆయన, ఇస్తాడో మహాసముద్రాన్నే ఇస్తాడు.

బాబా, కబీరు దోహా ఉటంకిస్తూ " నీ లలాట లిఖితాన్ని రాముడు మార్చడు. దానిని మార్చగల సమర్థుడు కాని, ఆయన ఏదైతే చేశాడో, అది పరిపూర్ణమైన ప్రణాళికాబద్దతో చేసినటువంటిది. సద్గురు కబీరు, యొక్క ఒక దోహాలో, ప్రేమ గురించి

అంగట్లో ప్రేమను అమ్ముతున్నారని నీవు ఎప్పుడైనా నీ చెవిన పడితే తక్షణం ఆలస్యం చేయకుండా నీ శిరస్సును ప్రేమను సంపాదించడానికి వెచ్చించు అని కబీర్ తన దోహాల్లో పేర్కొన్నాడు.

ఆది దేవుడు- అవతారపురుషుడు మెహెర్ ప్రభువు మన కొసంగిన, ప్రేమ సందేశమేకాదు. "ప్రేమ" కూడా అజరామరము- అనితరసాధ్యము.

# మనోనాశ్

బాబా ప్రేమికులు శ్రీ కె.అప్పారావ్, (హైదరాబాద్) ఇటీవల ఘోర రోడ్డు ప్రమాదానికి గురైనారన్న సంగతి పాఠకులకు తెలుసు. సుమారు నెలరోజుల పాటు మన స్మృహలో ఆయన లేరు. గత నాలుగైదునెలలుగా వైద్యపరీక్షలుతో గడుపుతున్న అప్పారావు అవతారుని దయవల్ల పూర్తిగా కోలుకున్నారనచ్చు. ప్రస్తుతం ఆయనకు కంఠోపాఠమైన అవతారుని ప్రార్థనలు మాత్రం చక్కగా చదువుతున్నారు.

## శ్రీమతి కస్తూరి

శ్రీ ఓం ప్రకాశ్, హైదరాబాద్ ఆయన భార్య శ్రీమతి కస్తూరితో కల్సి స్కూటర్‌పై వెడుతుండగా సిఖ్‌విలేజ్ ప్రాంతంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. శ్రీమతి కస్తూరి తలకు గట్టి దెబ్బతగిలింది. స్థానిక వైద్య బృందం ఆపరేషన్ చేశారు. ఆమెకు పూర్తి స్వస్థత లభించడానికి మరికొంత సమయం పడుతుందని డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఇంటివద్దనే వైద్యసేవలు అందుకుంటున్నట్లు శ్రీ ఓం ప్రకాశ్ అన్నారు. శ్రీ ఓం ప్రకాశ్‌కు ఈ ప్రమాదంలో సాధారణ గాయాలయినాయి.

**బాబా ప్రవచనాలు**

# ప్రేమ

ప్రేమే అన్నింటికి మందు. ప్రవచనములకు, వివరణములకు ఏ విధమైన ప్రాముఖ్యతను ఇవ్వద్దు. ఎందుచేతనంటే ఎవ్వరైనా సత్యాన్ని బాగా అర్థము చేసుకున్నాను అంటే అతనికి ఏమాత్రం అర్థము కాలేదని భావన. సత్యము అనేది మానవుని మేదస్సుకు అందనిది. అంతుపట్టనిది. అర్థము చేసుకొనడము అనేది ఏ విధముగాను సాధ్యం కాదు. ఎందుచేతనంటే భగవంతుడు వీటన్నిటికీ అతీతుడు- అతడే సత్యము. ఏ క్షణమైయితే నీవు భగవంతుని అర్థము చేసుకొనడానికి ప్రయత్నము మొదలైలయిందన్నావంటే, అదే క్షణము అపార్థము చేసుకొనడము మొదలైనట్టు. అతనిని అర్థము చేసుకొనడానికి ప్రయత్నించిన క్షణమే, నీవు ఆ పరమాత్మను పోగొట్టుకుంటావు. జ్ఞాన శక్తి ఉదయించేముందు, మేధాశక్తి పూర్తిగా నశించాలి. ఇదంతా ఒక 'ఆట'. ఒక 'తమాషా'. మనస్సు అనేది పూర్తిగా నశించాలి. ఎందుచేతనంటే ఈ 'తమాషా' అంతా మనస్సులోనే ఉంది. ఇంకా 'తమాషా' ఎమిటంటే మనస్సు తనని తాను నశింపచేసుకోవాలి. ఒక్క ఈ మనోనాశనము ద్వారా మాత్రమే మనకు 'సత్యము' గోచరిస్తుంది. నేను నిన్ను వేరొక వ్యక్తిపై గెంతమన్నప్పుడు- నీవు ఆపని చేయగలవు. కానీ నీపై నీవు గెంతడము జరగదు. మహా అయితే నీవు ఒక ప్రక్కకు ఒరగగలవు.కానీ మనోనాశనమునకు ఒక పద్ధతి ఉంది. అదే 'ప్రేమ'. ఒక మామూలు అతి సామాన్యమైన 'ప్రేమ' గురించి ఆలోచించండి. ఒక స్త్రీ గానీ, పురుషుడు గానీ తన భాగస్వామితో 'ప్రేమ'లో మునిగినప్పుడు వారి మధ్య ఎటువంటి ఆటంకమూరాదు. ఒకరి ప్రేమలో ఒకరు పూర్తిగా మునిగిపోతారు. వారి మధ్య పొగడ్తలుగానీ, తప్పొప్పులకుగానీ, వాదోపవాదాలకుగానీ ఎటువంటి స్థానము ఉండదు. ఆలోచన లేని 'ప్రేమ' వారి మధ్య పుడుతుంది. ఇక్కడ మనస్సు పాత్ర ఏవిధముగానూ ఉండదు. ప్రేమ, ప్రేమించేవారు. స్వర్గధామములో ఉండగా మనస్సు అనేది రెప్పకాలము పాటు పూర్తిగా నాశనము గావింపబడుతుంది. ఇది ఒక అచేతనావస్థ. అతి సాధారణమైన ప్రేమే ఎంతో ఉన్నతస్థితికి వెళ్ళగల్గినప్పుడు, ఇక ఆప్రేమ దైవత్వానికి సంబందించినదయితే ఇక వర్ణింప శక్యమా? నేను సనాతనుడును- ఇతరులను ప్రేమించు, వారిని సంతోషపెట్టు నీకు అసౌకర్యముగా ఉన్నప్పటికీ – నీ సేవలు వారికి అందించు. అదే నన్ను ప్రేమించడము. నేను మొత్తము విశ్వముకొరకు బాధను అనుభవిస్తునాను. ఈ అనంతమైన బాధ నేను అనుభవింపక తప్పదు. నేను ఈ బాధలను అనుభవించకుండా, నా ప్రేమికులను బాధలను అనుభవించమని నేను ఏవిదముగా చెప్పగలను? ప్రతి సమయములోనూ, ప్రతి ఒక్కరిలోనూ ఉండేది నేనే. అన్ని భూమికల యందు నేనే- అన్ని భూమికలకు అతీతుడను నేనే.

***– శ్రీమతి తప్పెట్ల, విశాఖ***





# జీవిత సభ్యులు

2002 జూన్ నుండి నేటి వరకు మెహెర్‌బాబా పత్రికకు సహకరిస్తూ బాబా ప్రేమికులు ఎందరో తమ జీవిత సభ్యత్వం చెల్లించారు. వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు. జైబాబా.

జీవిత సభ్యుల వివరాలు అన్నీ సంబంధిత సభ్యులందరికీ తెలియజేయాలని చాలా కాలంగా భావిస్తున్నాం. ఈ సంచికలో ఆ వివరాలు ఒక అనుబంధ శీర్షికగా ప్రచురించడమైంది.

పాఠకులు దయచేసి పరిశీలించగలరు.

## జీవిత సభ్యత్వం – సంక్షిప్త వివరణ

2002 జూన్ నుండి 2006 మార్చి వరకు జీవిత సభ్యులు చెల్లించిగా వచ్చిన నగదు రూ. 3 లక్షలను పోస్టాఫీసు మంత్లీ ఇన్‌కం పథకంలో 04-03-2006న హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ పోస్టాఫీస్‌లో అకౌంట్ నెం. 13832 జమ చేయడమైంది. ఈ పథకంలో నెలవారీగా వచ్చే రూ. 2,000/- వడ్డీని తిరిగి ఆదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ స్కీమ్‌లో అకౌంట్ నెం. 682894 నందు జమ చేయడమైంది. ఇందుకుగాను నేటి వరకు రూ. 62,106/- జమ అయింది.

అనంతరం 15.5.2006 నుండి ఆంధ్రా బ్యాంక్, గగన్ విహార్ బ్రాంచ్‌లో ఫ్లెక్సి ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకంలో బాబా ప్రేమికులు చెల్లించిన జీవిత సభ్యత్వాన్ని బ్యాంకులో జమ చేయడమైంది. ఈ బ్యాంకు A/c No.ABFRI/01/20060004. నేటివరకు ఈ డిపాజిట్‌లో వడ్డీతో కల్పి రూ. 2,53,528/- జమ అయినది.

ఆంధ్రా బ్యాంక్‌లో గల ప్రస్తుత ఫ్లెక్సి ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం A/c No.ABFRI/01/20060004 కొనసాగించుటకు కనీస మొత్తంగా రూ. 5,000/- ఉండవలెను.

కాగా, ప్రస్తుతం బ్యాంక్ నిల్వ రూ. 2,53,528/- నుండి రూ. 2,45,000/- మేరకు విత్‌డ్రాచేసి ఆ నగదును అదే బ్యాంక్‌లో 400 రోజులకై 10% వడ్డీ చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడమైనది.

పోస్ట్ ఆఫీస్ కంటే ప్రస్తుతాంశంలో జాతీయ బ్యాంకులు అధిక వడ్డీ రాయితీ యిస్తున్నందున ఈ విధముగా చేయడమైందని మనవి. ఈ వివరాలన్నింటిని అనుబంధంలో ప్రచురించడమైంది. దయచేసి గమనించగలరు.

***– ఎడిటర్***

# బాటసారులు

వెళ్ళిపోవుచున్న మేఘము ఒక్క మారు ఉరిమి ఊరకున్నట్లు చట్టిబాబా శాంతించి యధాప్రకారం సంతోషమును ప్రకటించే దరహాసమును ధరించెను. సాయంత్రం బాబా తనకు భోజనము తేగానే తలుపులు బార్లా తెరచి ఆయనకు చిరునవ్వుతో మృదువుగా స్వాగతమిచ్చెను.

ఫ్రాన్సు పతనంచెందిన రోజులలో మెహెరాబాద్‌లో ఒకనాడు కోపోద్రేకం కలిగినట్లుగా ప్రపంచంలో ఎక్కడో కలుగుచున్న బాధకి ఇప్పుడు ఈయన మీద ఈ వింత పరిణామం కలగియుండ వచ్చును. అందుకే కాబోలు "వారిని రక్షించండి, అయ్యో! వారిని రక్షించండి" అని అరచుచుండెను.

ఇంకొకతూరి చట్టిబాబా "నేను కడుపేదవాడిని, నాకున్నదంతా నా పెద్ద అన్నయ్యతోనే ఉన్నది." బాబాను ఎప్పుడూ అతడు పెద్ద అన్నయ్య అని చెప్పెడి వాడు. కావున ఈ మాట కూడ ఆయనను గురించే అయియుండును.

ఆ రోజులగాయతు అతడు వినయవిధేయతలు చూపుచూ బాబా ఎక్కడికి తీసుకొని పోయినను అభ్యంతరపరచక కూడా వెళ్ళుచు అన్నిటికి సర్దుకొని పోవుచున్నను, అతనికి త్వరలోనే విముక్తి కలుగునని భావించుచున్నట్లుండెను. కాలికట్టులో తరచుగా "నేనుండను, నేను వెళ్ళిపోవాలి. నేను చాలామట్టుకు మునిగి పోయేను. నేను వెళ్ళాలి" అని అనుచుండెను. ఈ స్వభావం మరల మారిపోయి, ఎంతో ప్రేమమయుడుగాను, మనోహరంగాను చూచుటకు చాలా ఆనందంగాను కనుపించుచుండును.

కాలికట్టునుండి జైపూరు వెళ్ళేప్పుడు మండలివారు మదరాసులో రైలు మారవలసివచ్చెను. చట్టిబాబా మరల సహాయ నిరాకరణం తాత్కాలికంగా ప్రారంభించి రైలు యింజనుకి దగ్గరగా ప్లాట్ ఫారంమీద కూర్చొనెను. ఎవరికీ అతనిని అక్కడనుండి లేవదీయుటకు సాధ్యముకాలేదు. ఇంతమందివచ్చి చట్టిబాబాను రైలులోకి ఎక్కించుటకు చేసే ప్రయత్నములు విఫలమగుటచూచి ఆశ్చర్యపోయి యింజను డ్రయివరు, బొగ్గువేసేవాడు యింజను దిగివచ్చి వారుకూడా ఆతనిని బ్రతిమాలజొచ్చిరి. ఈ క్రొత్తవారు వచ్చిచెప్పగానే చట్టిబాబా పట్టువదలి వారి సహాయముతో ఒక పెట్టిలోకి ఎక్కి కూర్చొనెను.

జైపూరులో ఉన్న యింటిలో చట్టిబాబా మొలవరకు బట్టలు లేకుండా యింటి ముందు ఆరుబయట ఆ జనవరి మాసపు చలిరాత్రులలో తెల్లవారేవరకూ నక్షత్రాల వెలుగులో కూర్చునేవాడు. మేడమీద వెచ్చగా మూడు నాలుగు దుప్పట్లు కప్పుగొని పరుండియున్న మాకు చట్టిబాబా స్వగతంగా ఏదో అనుచుండుట, నవ్వుచుండుట, "చలిగావుంది, చలిగావుంది" అని బిగ్గరగా గొణుగుచుండుట వినిపించుచుండెడిది. అతనికొరకు వేరే ఒక గది ఉన్నప్పటికి, తనకు కావలసిన పరుపు పక్కబట్టలు అవీ ఉన్నను, ఆ జనవరి





చలిరాత్రులలో అర్ధనగ్నంగా కూర్చొనేవాడు. చాలామంది మస్తులవలెనే మిక్కిలి తక్కువగా అతడు నిద్రపోయేవాడు. అతని శరీరము అన్ని రకముల వాతావరణమునకు తట్టుకొని ఇబ్బందులకు అశ్రద్ధలకు అలవాటుపడడమే గాక మంచి పుష్టిగాను చరుకుగాను ఉంటూవుండేది.

ఒకనాడు జైపూరులో బాబాను గురించి ఆయన మరల మాటలాడెను– బాబాను పెద్దన్నయ్య అని చెప్పుచుండునని ఇదివరలో ఉదరహించియున్నాము. "నా పెద్దన్నయ్యకు ఈ ప్రపంచములో ఇంకా చాలా పనిచేయవలిసియున్నది. కాని అటువంటిపని నేనే చేయుటకు నాకు తగిన బలం లేదు." అని అనెను.

క్వెట్టాలో– అక్కడ ఇంకా ఎక్కువ చలిగా ఉండెడిది– మంచువంటి శీతల జలమును తన ప్రక్కమీద పోసుకొని దానిమీద కూర్చొనెడివాడు. ఒకరోజున బ్రహ్మాండమైన వడగళ్ళవాన కురియగా ఆ మంచుముక్కలు కరుగుటకు మూడు నాలుగు రోజులుపట్టెను, అనగా అంత శీతలంగా వాతావరణ ఉన్నది. ఆ వాన కురిసిన మరునాటి రాత్రి తెల్లవారుజామున నాలుగు గంటలనుండి ఉదయం ఏడుగంటల వరకు అర్ధనగ్నంగా కూర్చుని ఉన్నాడు. ఆ రోజుననే చట్టిబాబా "ఎవరూ అనుకొనలేనంత గొప్ప విపత్తు ప్రపంచంలో సంభవిస్తుంది. సోదరుడే తన సోదరుని చంపి వేస్తాడు. చాలా కష్టములు కలుగతవి. అప్పుడు ప్రపంచమంతా నా పెద్ద అన్నయ్య (బాబా)ను తలచుకొంటుంది. ఆ సమయమునందు ఆయన తెర తొలగించివైతురు. అప్పుడు ఆయనకు అందరు జోహారులర్పిస్తారు" అని వక్కాణించెను. తరుచుగా "అల్లాహొూఆక్బర్– అల్లాహొూఅక్బర్" అని బిగ్గరగా అతడు అరచుచుండెను. బాబా గ్రామాంతరమేగిన తరువాత ఒక రోజున దుఃఖసూచకమైన ఒక వాక్యము పలికెను. బహుశా దానివలన బాబా వహించెడి ఆధ్యాత్మిక కార్యభారమునందు తనకు భాగమున్నదని అనుకొనవచ్చును. చట్టిబాబా "బాబా తిరిగి వచ్చుచున్నారు. నాకు ఇంకా ఎక్కువ కష్టము రానై యన్నది" అని చెప్పెను.

క్వెట్టా వదలి వెళ్ళిపోవు సమయము వచ్చినపుడు బాబాతో మండలివారు చాలామంది బస్సులో వెళ్ళిరి. మిగిలినవారుతో చట్టిబాబా రైలులో పంపబడెను. లక్సార్ జంక్షన్‌లో అతడు ఇదివరకువలెనే ఇంకొక రైలులో ఎక్కుటకు నిరాకరించి పెంకితనమును చూపెట్టెను. మండలిలో ఒకరు ఇద్దరు పోలీసులను పట్టుకుని వారిచేతిలో చల్లగా నాలుగణాలు పెట్టి చట్టిబాబాను దబాయించి ఎలాగయినా వారి బెదిరింపులతో రైలులోకి ఎక్కేటట్లు చేయమని చెప్పిరి. చట్టిబాబావారు చెప్పినట్లు చేసెను. ఎవరూ చూడకండ మండలివారు పోలీసులకు డబ్బులు ఇచ్చినను, చట్టి బాబా "ఒరేయ్ నాలుగణాల డబ్బులకోసం నన్ను బాధ పెడతారురా!" అని పోలీసులను మందలించెను. తరవాతి రంగమందు డెహ్రాడూన్‌లో చట్టిబాబా, బాబా కలిసి అంతరంగమందు ఒక వింతపని యేదో చేయుచున్నట్టు పొడకట్టును. బాబా ఇరువది యొక్క రోజులు ఉపవాసదీక్ష వహించేరు.

(సశేషం)

## మా మాటలు

### చింతపల్లి

బాబా ప్రేమికురాలు శ్రీమతి పాలపర్తి కృష్ణవేణమ్మ చింతపల్లి, 28.07.2008న ప్రథమ వర్థంతి సందర్భంగా బాబా సహవాస్ ఘనంగా జరుపుకున్నట్లు సెంటర్ కార్యదర్శి పి. శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

### మంచిర్యాల

మంచిర్యాల సెంటర్, ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల 18వ వార్షికోత్సవము జరుపకొనడమైనది. అనంతరం నూతన కార్యవర్గమును ఎన్నుకొనడమైనది. సెంటర్ అడ్రసు. అవతార్ మెహెర్‌బాబా సెంటర్, వృద్ధాశ్రమం, లైబ్రరి ఎదురురోడ్డు, మార్కెట్ ఏరియా, మంచిర్యాల - 504208, ఆదిలాబాద్ జిల్లా, ఫోన్-08736-254366

**నూతన కార్యవర్గం**

అధ్యక్షులు. సో॥ కోమ్మెర విశ్వేశ్వర శర్మ, గౌరవ అధ్యక్షులు. సో॥ గంగా నరహరి కార్యదర్శి సో॥ భైసా బాలాజీసింగ్, ఉప కార్యదర్శి సో॥ దండ నాయకుల వామన్ రావు కోశాధికారి సో॥ దాసరి రంగా గౌడు, కో ఆర్డినేటర్ సో॥ ఎక్కల దేవి రాజమౌళి, మహిళా కార్యదర్శి సో॥ శ్రీమతి కుదురు పాక సత్తమ్మ, డైరెక్టర్& మెంబర్ సో॥ శ్రీమతి భైసా లక్ష్మి బాయి, సలహాదారులు 1) సో॥ బండవరం రంగానాథ స్వామి, 2) రావికంటి పద్మాకర్, మహిళ మెంబర్లు సో॥ 1) శ్రీమతి సంపూర్ణ, 2) ఎక్కలదేవి విజయ 3) రంగా విజయ, పురుష మెంబరు సో॥ 1) రావుల లచ్చయ్య. 2) మంచాల మురళి 3) గుజ్జెటి రాజీరు 4) రంగా వీరేశం.

### కడియాల వారి ఆహ్వానం

సికింద్రాబాద్ చింతల్ బ్యాంక్‌కాలనీ నివాసి శ్రీ కడియాల మెహెర్ ప్రకాశ్- శ్రీమతి దేవికల ఏకైక సంతానం చి॥ కీర్తికుమార్ వివాహం చి॥ల॥సౌ॥ శాంతికుమారితో 15-10-2008 బుధవారం ఉ.11-05 ని॥ నెహ్రూనగర్ కర్నూలులో ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం పంపారు.

### విజయనగరం

15.08.08 శుక్రవారం బాబా ఏకనామ సంకీర్తన 'రజతోత్సవం' (ప్రతి సంవత్సరం ఆగస్టు 15న చేస్తూ 25 వత్సరాలు పూర్తి) ఉత్తరాంధ్ర ప్రేమికుల గాన, వాద్య బృందాలతో ఘనంగా జరిగిందని శ్రీ సి.వై.చింతామణి ఒక ప్రకటనలో తెలిపారు.

26.08.08 శనివారం హైదరాబాదు నుంచి విచ్చేసిన శ్రీ దీవి సుబ్బారావు శ్రీ ఎన్.వి.వి.సత్యనారాయణల ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రేమికులతో ముచ్చట్లు, బాబా ప్రవచనాలపై విశ్లేషణలతో సభ ఆహ్లాదంగా సాగింది.





### వెబ్ సైట్లు

మెహెర్‌బాబా పేరుమీద యిప్పుడు ఎన్నో వెబ్‌సైట్లు వున్నాయి. కాని బాబా సెంటర్లు ఎక్కడెక్కడ వున్నాయో, వాటి లొకేషన్, సెంటరు స్థాపనలోని ప్రత్యేకతలు, అక్కడ జరిగే బాబా కార్యక్రమాలు వగైరా విషయాలు తెలిపే వెబ్‌సైట్సు లేవు.

ఈ లోటు పూరించడానికన్నట్లు తాను బాబా సెంటర్ల వివరాలతో ఇంటర్‌నెట్‌లో ఒక సైటు http://ambcwg.blogspot.com/ ప్రారంభించానని శ్రీ జి.లక్ష్మినారాయణ తాడేపల్లిగూడెం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్ని జిల్లాలకు చెందిన సెంటర్ల వివరాలు ఈసైట్ అడ్రస్‌కు పంపవలెనని విజ్ఞప్తి చేశారు.

**ఉత్తర ప్రత్యుత్తరాలకై:** జి.లక్ష్మినారాయణ, రిటైర్డ్ లెక్చరర్, డోర్ నెం.4-50-2, మెహెర్‌ధామమ్, డి.ఎస్.చెర్వుదగ్గర, సత్యసాయి సేవామందిరం దగ్గర, తాడేపల్లిగూడెం-534 101, ప.గో.జిల్లా. ఫోన్: 08818-226132, 9885120132.

### మౌనదినం - మెహెరాబాద్‌లో

ఇటీవల మౌనదినం జూలై 10 సందర్భంగా మెహెరాబాద్‌కు చాలా మంది బాబా ప్రేమికులు వెళ్తున్నారు. ఇది చాలా మంచి కార్యక్రమం. ఐతే, ఒక్క మనవి.

అలా బాబా ప్రేమికులు- తమ స్థానిక కేంద్రాలను వదిలి, ప్రత్యేకంగా మెహెరాబాద్‌కు మౌనావతారుని దర్శనం కోసం వెళ్ళడం కంటే, ఆ అవతారుడ్ని స్థానికంగా ఆయా కేంద్రలల్లోనే దర్శించుకకోవాలనుకోవడం ఉభయకుశలోపరి అని మా భావన. ఇలా ఎందుకంటే అందరూ అలా స్థానిక కేంద్రాలను వదలి వెళ్ళడం ద్వారా ఏమవుతోందంటే, మౌనదిన ప్రాశస్త్యం ఆయా కేంద్రాలలో ఉత్సాహంగా జరగడం లేదని మా అభిప్రాయం. పెద్దలు సదరు విషయాన్ని సాదరంగా ఆలోచన చేయగలరని మనవి. ప్రతి ఏటా ఫిబ్రవరి 25న మనం జరుపుకునే అవతారుని జన్మదినోత్సవాలను స్థానిక బాబా సెంటర్లలోనే జరుపుకొనమని, ఎవ్వరినీ మెహెరాబాద్ లేదా తానున్న ప్రాంతానికి వచ్చే ప్రయత్నం చేయొద్దని మెహెర్‌బాబానే స్వయంగా ఆదేశించారు. ఇదే ఆదేశాలను మౌనదినానికి వర్తింపజేసుకుంటే ఉభయకుశలోపరని మా అభిభావన.

**-డా॥ వై. విజయ సారథి, తాడేపల్లిగూడెం**

### డా॥ పప్పూర్ 20వ వర్ధంతి

డా॥ పప్పూర్ రామచంద్రన్‌గారి 20వ వర్ధంతి సందర్భంగా 28.09.2008 ఆదివారం వైజాగ్ కళాభారతి ఆడిటోరియం, విశాఖపట్నంలో ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు డా॥ పప్పూర్ నికుంజ్ సెల్-9394795209 ఒక ప్రకటనలో తెలిపారు.

# మెహెరు సూక్తం

- *శ్రీమతి దశిక నిర్మలాదేవి*

సహస్ర శీర్ష స్వరూపం
విశ్వ శంభువ సంకల్పం
అక్షర పరమపద ప్రదాతం
అనంతమవ్యక్తానందమయం మెహెరునామం.

విశ్వాక్ష నిర్మల కరుణరసప్రవాహం
నారాయణ మునీందిర శివమచ్యుతం
ధ్యానం నారాయణ పరబ్రహ్మ తత్వం
జగపతిం విశ్వస్యాత్మాజీవ సమీర సదృశం మెహెరు ధ్యానం.

నీలతోయదమద్యస్తాద్ పీలాంబరధరరోభాతం
ప్రేమ మెహెరునగరాధీశం అపార కరుణామృతసంద్రం

సతత సన్మతి సంప్రాప్తకరం
సమస్త లోక సర్వ మంగళ వరం
సత్కర్మ ప్రచోద భావోద్భవం
సనాతన పురుషోత్తమోత్తమ గుణం
చిదానంద ప్రేమ చక్రవర్తిత్వం

ఓం తత్సత్యం ఓం తత్సర్వం
ఓం బ్రహ్మత్వం ఓం విష్ణుత్వం
ఓం రుద్రత్వం
ఓం మెహెరుత్వం
నమోః నమః

## నిర్యాణం

శ్రీ మేడిశెట్టి సుబ్బారావుగారి భార్య శ్రీమతి అమ్మాజి 23.8.2008 శనివారం బాబాలో ఐక్యమైనారని బాబా ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా సెప్టెంబర్ 6న మెహెర్ సత్సంగ్ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.





# నీ గుణగానము

- *వేల్పుల నిరాకార రావు.*

చతురస్ర తాళం,
రాగం-భావాగుణ్యం

॥పల్లవి॥ ప్రేమామృతపానము నీ గుణ గానము
॥అను పల్లవి॥ ప్రేమ స్వరూపమా, ఓ మెహెర్‌ప్రియతమా

పంచసద్గురువుల - శిష్యవరేణ్య
సృష్టిస్థితిలయ - కార్య కారణ
హే! దయానీధీ - నీవే మాపెన్నిధి
నిష్కాములజేసి - చేర్చుము నీ సన్నిధి ॥ప్రే॥

సద్గురు బాబాజాన్- ఘన చుంబనం
బ్రహ్మానుభవము- సంప్రాప్తము
ప్రేమిక జన ప్రియం- అభయప్రదాతం
హే! పర్వర్దిగార్ - సాఈ సంస్తుతం ॥ప్రే॥

సద్గురుపాసనీ- ఆరాధ్య శిష్యుడవు,
సృష్ట చైతన్యము- దివ్యానుభూతియు
సంపూర్ణమై వేలసేన్- నీలో పరమేశ్వర
సద్గురుని చేతి- హారతి గొన్న సర్వేశ్వర ॥ప్రే॥

సద్గురు తాజుద్దీన్ - ఘన సంస్తుతం
స్వర్లోక సంప్రాప్త - సుందర కుసుమం
సద్గురునారాయణ- సంసేవితం
హే! విశ్వాకార- విశ్వేశ అనంతం ॥ప్రే॥

దివ్యము నీదుసంపర్కము- పంచసద్గురువులతో
అనుభవించినంత- శక్తి జ్ఞానానందములను
సాఈ ఉపాసనీ - బాబాజానుల కృపచే
కొలిచిరి నిన్నీశ్వరునిగా- నారాయణ తాజుద్దీనులు ॥ప్రే॥